www.asthram.com

# సామాన్యుడి అస్త్రం

శుక్రవారం
22 ఆగస్టు 2025
సంగారెడ్డి

సంపుటి : 01 సంచిక : 01 పేజీలు : 08 వెల : 5/-

తెలుగు దినపత్రిక




## ఒకేచోటకు సబ్ రిజిస్ట్రార్లు

- 11 సమీకృత సముదాయాలు – 39 రిజిస్ట్రేషన్ కార్యాలయాలు
- సమీకృత కార్యాలయాల సముదాయం నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం
- 39 రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, 11 సమీకృత సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులుగా మార్పు

హైదరాబాద్

వచ్చే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాటికి అత్యాధునిక వసతులతో కూడిన సమీకృత సబ్ రిజిస్ట్రార్ భవనాలను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చేందుకు కార్యాచరణ రూపొందించింది. ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఓఆర్ఆర్ లోపల, అవతలున్న సంగారెడ్డి సహా మొత్తం 39 రిజిస్ట్రేషన్ కార్యాలయాలు 11 సమీకృత సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులుగా మారనున్నాయి. ఈ పనుల్లో భాగంగా బుధవారం గచ్చిబౌలిలో ఈ సమీకృత కార్యాలయాల సముదాయం నిర్మాణానికి తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్(తాలిం)లో ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ సముదాయంలో రంగారెడ్డి, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, గండిపేట సబ్? రిజిస్ట్రార్? కార్యాలయాలు ఉన్నాయి. అలాగే రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్? కార్యాలయం ఉండనున్నాయి. ఇక్కడ నలుగురు సబ్ రిజిస్ట్రార్లతో పాటు జిల్లా రిజిస్ట్రార్? ఉంటారని, పనితీరు మెరుగుపడటంతో పాటు పర్యవేక్షణ పెరగనుందని ఆ శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఇప్పటికే రంగారెడ్డి - మిగతా3లో



## యూత్ కాంగ్రెస్ లీడర్లు మంచి టాలెంటెడ్ ఉన్నారు.. కానీ

- రాహుల్ గాంధీ అభద్రతా భావంతో ఉన్నట్లు ఉన్నారు.
- ఇది కుటుంబ అభద్రతాభావం అయి ఉండొచ్చు
- యూత్ కాంగ్రెస్ లీడర్లు మంచి టాలెంటెడ్ ఉన్నారు. కానీ వారికి మాట్లాడే అవకాశం రావడం లేదు
- ప్రధాని నరేంద్ర మోదీ



## మన రాకెట్‌లో.. మన వ్యోమగామి..

- త్వరలో అంతరిక్షంలోకి వెళ్తాడు
- ఆస్ట్రోనాట్ శుభాంశు శుక్లా
- అంతరిక్ష కేంద్ర అనుభవం వెలకట్టలేనిది
- క్రూ డ్రాగన్ క్యాప్సూల్‌లో వ్యోమగాములు ఉన్నట్లు వెల్లడి
- అంతరిక్షానికి మనుషులను తీసుకెళ్లే నౌకల్లో ఇదొకటి

## తెలంగాణ ఇచ్చిన పార్టీ థర్డ్ గ్రేడ్ పార్టీనా?



హైదరాబాద్

భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీని థర్డ్ గ్రేడ్ పార్టీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడటం ఆయన అహంకారానికి నిదర్శమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణ ఇచ్చిన పార్టీ కూడా కాంగ్రెసేనని, మీకు థర్డ్ గ్రేడ్ పార్టీలా కనిపిస్తుందా? - మిగతా3లో

## కాంగ్రెస్ కూటమి తీరు దుర్మార్గం

- బీఆర్ఎస్ మద్దతు బీజేపీకి ఇవ్వాలని తాము అడగలేదు
- కొందరు నాయకులు బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారు
- దీంతో కేంద్ర ప్రభుత్వం నైతిక విలువలను కాపాడేందుకు రాజ్యాంగ సవరణ తీసుకువస్తోంది.
- లోక్‌సభలో పెట్టిన బిల్లు వల్ల దోచుకున్న వారికి కొంత బాధ కలుగుతోంది



ఢిల్లీ

ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతు బీజేపీకి అవసరం లేదన్నారు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి. బీఆర్ఎస్ మద్దతు బీజేపీకి ఇవ్వాలని తాము అడగలేదున్నారు. ఇదే సమయంలో పార్లమెంట్‌లో కేంద్రం తెచ్చిన మూడు బిల్లుల విషయంలో ఇండియా కూటమి వ్యవ హరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ బిల్లులకు కాంగ్రెస్ ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. కొందరు నాయకులు బీఆర్ అంబేద్కర్ రాసిన - మిగతా3లో




## భవిష్యత్ ఇంధనం హైడ్రోజన్

- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ
- రాబోయే కాలంలో పెట్రోల్, డీజిల్ వంటి సాంప్రదాయ ఇంధనాలను హైడ్రోజన్ భర్తీ
- రాబోయే కాలంలో రవాణా, పరిశ్రమ మొత్తం ఎలక్ట్రిక్ వాహనాలు, బయో ఇంధనం, హైడ్రోజన్‌పై ఆధారపడి ఉంటుంది
- శిలాజ ఇంధనాలపై ఆధారపడడం ఇక అంతమవుతుంది



## సింహం ఎప్పటికీ సింహమే

- పవర్‌ఫుల్ డైలాగ్‌తో.. పొత్తుపై విజయ్ క్లారిటీ.. వచ్చే ఏడాది జరగబోయే ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు ఉండబోదు
- ఏ కూటమికి, పార్టీకి బానిసగా ఉండాల్సిన అవసరం నాకు లేదు.. మాది స్వార్థపూరిత కూటమి కాదు.. ఆత్మగౌరవ కూటమి
- బీజేపీతో చేతులు కలిపే ప్రసక్తే లేదు.. మనుగడ కోసమే ఇతర పార్టీలు పొత్తు

## ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపికలో రేవంత్ మార్క్!

- ఒక్క దెబ్బతో ఆ విమర్శలకు చెక్
- తెలంగాణలో ఉపరాష్ట్రపతి ఎన్నిక రాజకీయ వేడి
- తెలంగాణ వ్యక్తిని ఉపరాష్ట్రపతి బరిలో నిలిపి కాంగ్రెస్ సరికొత్త చర్చకు దారితీసింది
- ఈ నిర్ణయం వెనక సీఎం రేవంత్ కీ రోల్ పోషించినట్లు తెలుస్తోంది
- ఈ ప్రకటనతో రేవంత్ రాజకీయ విమర్శలకు చెక్ పెట్టడంతో పాటు చంద్రబాబును సైతం ఇరుకున పెట్టారని విశ్లేషకులు అంటున్నారు.



హైదరాబాద్

ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక విషయంలో జాతీయ స్థాయిలో సీఎం రేవంత్ రెడ్డి తనదైన మార్క్ చూపించినట్లు తెలుస్తోంది. ఇండియా కూటమిని ఏకతాటిపైకి తీసుకువచ్చి తెలంగాణకు చెందిన జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెట్టడంలో సక్సెస్ అయ్యారని చెప్పొచ్చు. ఇప్పటికే ఎన్డీఏ కూటమికి నుంచి రాధాకృష్ణన్ నామినేషన్ దాఖలు చేశారు. గెలుపోటములతో సంబంధం లేకుండా ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని జస్టిస్ సుదర్శన్ రెడ్డిని మిగతా3లో

## యూరియాను కనీసం చూడని నేతలూ విమర్శిస్తున్నారు



- గోదావరి వరదలపై అప్రమత్తంగా ఉండాలి
- “రాష్ట్రానికి ఆగస్టు వాటా యూరియా ఇవ్వాలి
- అత్యవసరాన్ని గుర్తించి త్వరగా ఇవ్వాలి
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్లు.. విచారణ వాయిదా

- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదు నోటీసులు సరైన విధానంలో ఇవ్వలేదు
- స్పష్టంగా కనపడేలా ఉన్న కాపీలు సమర్పిస్తే తర్వాత విచారిస్తాం

హైదరాబాద్

కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను రద్దు చేయాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను తెలంగాణ హైకోర్టు శుక్రవారానికి వాయిదా వేసింది. కేసీఆర్ తరఫున సుప్రీంకోర్టు లాయర్ - మిగతా3లో



# రామచంద్రాపురంలో ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు

**సామాన్యుడి అస్త్రం జనగామ :** త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక రామచంద్రాపురం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంన శ్రీ కృష్ణుడి ప్రతిమ ను శ్రీ కృష్ణ జన్మాష్టమి రోజు ఆగస్టు 16 న శనివారం నాడు జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం రామచంద్రాపురం గ్రామ సెంటర్ లో వేదిక నిర్మించి కొలువు తీర్చి, స్వామికి ప్రతి రోజు ఉదయం సాయంత్రం జ్ఞాన రీత్యా నిత్య పూజలు భగవద్గీత శ్లోక పారాయణం చేసి 6 వ రోజు ఆగస్టు 21 న ఈ రోజు అనగా గురువారం శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం కొలువు ప్రాంగణం నుండి బయలుదేరి మెయిన్ వీధి నుండి గ్రామం లో వీధుల అన్నీ తిరిగి మరలా శ్రీ కృష్ణ కొలువు ప్రాంగణం వేదిక వద్ద కు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 వరకు ఊరు ఎరిగింపు అంగరంగ వైభవంగా జరిగింది (నేటి ఊరు ఎరిగింపు కార్యక్రమం తో వేడుకలు ముగిశాయి



కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సమితి-ఇందూ జ్ఞాన వేదిక రామచంద్రాపురం ఉత్సవ నిర్వాహకులు కొన్నే ఉపేందర్ నాగలక్ష్మి జనగామ అధ్యక్షుడు శ్రీనాథ్ భువనగిరి, దేవేంద్ర, చేర్యాల పంచక్షరి, రామరాజు, శివరామకృష్ణ, లక్ష్మీనారాయణ, శంకర్, యాదగిరి, లతా , మాధవి, శాంతి కుమార్, రామరాజు, సూరజ్, యాదగిరి, శాంతికుమార్, సుకన్య, లత,జయమ్మ, ధనలక్ష్మి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు మరియు జిల్లాలోని ప్రబోధ సేవా సమితి సభ్యులు జనగామ, భువనగిరి, చేర్యాల ప్రాంతాల నుండి పాల్గొన్నారు గ్రామస్థులు అధిక సంఖ్య లో విచ్చేసి దైవ దర్శనం చేసుకుని ఊరు ఎరిగింపు లో పాల్గొన్నారు.

# సహపంక్తి భోజనాలతో ఘనంగా వనసమారాధన మహోత్సవం

**సామాన్యుడి అస్త్రం వైరా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల పరిధిలోని కాకర్ల గ్రామంలో భారీ ర్యాలీ.. పటాకులు కాల్చుతూ డీజే సౌండ్ సిస్టమ్ తో ఇంటిల్లిపాది తోటకు పయనం.. పరిచయాలు.. పలకరింపులు.. ఆత్మీయ ఆలింగనాలు..యోగక్షే మాలు.. కుశల కబుర్లు.. ఆట పాటలు.. డాన్సులు.. సంస్కృతిక కార్యక్రమాలు నాయకుల ఉపన్యాసాలు ..సహపంక్తి భోజనాలు.. ఇలా పద్మశాలి సంఘం వనసమారాధన కార్యక్రమం మండలపరిధిలోని కాకర్ల గ్రామంలో శ్రీసంతాన వేణుగోపాలస్వామి దేవాలయం సమీపంలోని పాలగుట్ట వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా అంతా ఒకేచోట చేరి ఆనందోత్సాహాల నడుమ ఆహ్లాద భరిత వాతావరణంలో వనసమారాధన కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా జరుపుకున్నారు.రోజంతా ఒకే చోట ఉండటంతో ఒకరి కొకరు కుశల ప్రశ్నలు కూతుళ్లు, కుమారుల యోగక్షేమాలను తెలుసుకుంటూ ఆనందంగా గడిపారు.. ముందుగా కాకర్ల గ్రామంలోని భక్తాంజనేయ స్వామి దేవాలయం వద్దకు ఉదయాన్నే చేరుకొని అక్కడ నుండి పాలగుట్ట వరకు టపాసులు కాల్చుతూ భారీ ర్యాలీ నిర్వహించారు..ఈ సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు తుమ్మ నరసింహారావు పాల్గొని మాట్లాడుతూ..పద్మశాలీ కులబంధువులంతా ఐకమత్యంతో ఉండి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని అన్నారు.ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కులస్తులంతా ఐకమత్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. పద్మశాలీలు రాజకీయంగా ఎదిగేందుకు కుల బాంధవులు ఐక్యంగా ఉండి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సోబ్బని సూర్యం, గ్రామ అధ్యక్షులు సోబ్బని శ్రీను, పడమటి నర్సాపురం గ్రామ అధ్యక్షులు పెంటి శ్రీను, సీనియర్ జర్నలిస్ట్ గుండా సత్యనారాయణ, మహిళా సంఘం నాయకురాలు తుమ్మ విజయలక్ష్మి ,పద్మశాలి సంఘం నాయకులు కొండె వెంకటేశ్వర్లు, కొక్కుల సూరయ్య, కొక్కుల సంతోష్, కొండె రమేష్, సోబ్బని లాలయ్య, పోలూరి అప్పయ్య, పోలూరి మురళి, కొండె శ్రీనివాస్, దాసరి నాగయ్య, పోలూరి వెంకటప్పయ్య, కొండే సాయి, రాయల రమేష్ తో పాటు పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.



# కానిస్టేబుల్ నుండి అసిస్టెంట్ సబ్-ఇన్స్పెక్టర్ గా పదోన్నతి

సామాన్యుడి అస్త్రం ప్రకాశం జిల్లా : ప్రకాశం జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో ఖాళీల ఆధారంగా 9మంది హెడ్ కానిస్టేబుల్‌లకు అసిస్టెంట్ సబ్-ఇన్స్పెక్టర్ హోదాకు పదోన్నతి కల్పిస్తూ, జిల్లా ఎస్పీ బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో పదోన్నతి ఉత్తర్వులను అందజేశారు.ఈ సందర్భంగా పదోన్నతులు పొందిన వారిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదోన్నతి పొందడం ఒక గౌరవకరం అయిన విషయమని, పదోన్నతి పొందిన మీరు మరింత నిబద్ధతతో, అంకితభావంతో విధులు నిర్వర్తించాలని, పోలీస్ స్టేషన్లను ఆశ్రయించే బాధితులకు అండగా నిలబడి, త్వరితగతిన న్యాయం అందించేందుకు నిరంతరం కృషి చేయాలన్నారు. పోలీస్ శాఖ ప్రతిష్ఠను మరింతగా పెంచేలా విధులు నిర్వర్తించాలని,విధి నిర్వహణలో శాఖాపరమైన సహకారం అందించడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నామని తెలిపారు.నూతనంగా పదోన్నతి పొందిన ఏఎస్పైలు ప్రజలతో స్నేహపూర్వక వాతావరణాన్ని ఏర్పరచాలని, శాంతి భద్రతల పరిరక్షణ,నేరాలు నియంత్రణ,పాఠశాలలు మరియు కళాశాలల విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్,లైంగిక వేధింపులు,పోక్సో చట్టాలపై,మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు,సైబర్ నేరాలు,రోడ్డుప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు మరియు డయల్ 100/112 సేవల గురించి విస్తృతంగా అవగాహన కల్పించటంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.ఈ పదోన్నతులు వారి బాధ్యతలను పెంచుతాయని,వాటిని సమర్థవంతంగా నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. హెడ్ కానిస్టేబుల్ నుండి అసిస్టెంట్ సబ్-ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన వారి వివరాలు: 1) . సుభాన్ సాహిబ్ -1865, బాపట్ల జిల్లా. 2) .మురళీధర్ -1866, నెల్లూరు జిల్లా 3).ఖాసీం షరీఫ్, - 1868, తాళ్లూరు పియస్. 4).జిల్లాసాహెబ్ - 1869,బాపట్ల జిల్లా. 5) .శ్రీనివాసరావు, - మార్కాపురం రూరల్ 6) బాజీ బాబు, .1873, త్రిపురాంతకం పి.ఎస్ 7) .ప్రవీణ్ షా -477, ఒంగోలు 8) .హెప్సి రాణి, -105, ఒంగోలు 9) కోటేశ్వరరావు రావు, - 392,బాపట్ల జిల్లా. ఈ కార్యక్రమంలో రామ్మోహనరావు మరియు డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.



# రామయ్య నాయుడు పార్థివ దేహానికి నివాళులు అర్పించిన వైకాపా నాయకులు

**సామాన్యుడి అస్త్రం పరవాడ :** పరవాడ మండలం రావాడ పంచాయతీ ధర్మరాయుడు పేట గ్రామంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు సోదరులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె.ఎస్.ఏ రామయ్య నాయుడు గుండె పోటుతో మృతి చెందడంతో గురువారం వారి స్వగృహం నందు రామయ్య నాయుడు పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి పిల్లలకు మనోధైర్యాన్ని చెప్పిన మాజీ మంత్రి వర్యులు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్, పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు, పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియచేసి, భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని రామయ్య నాయుడు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పరవాడ మండల వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, పెందుర్తి నియోజకవర్గ బూత్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, కలపాక సర్పంచ్ బోండా కనకరావు, గొర్లివాన్నిపాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు, భరణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్, వై.సి.పి నాయకులు కావలి వాసు, జమ్ముల అశోక్, పల్లా గోవింద్, నందవరపు శ్రీనివాసరావు, పైల అప్పలనాయుడు, కావాలి రాజు, వై.సి.పి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 21 సంవత్సరాలనుండి మట్టి గణపతులను పంపిణి

### గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం

### మట్టి విగ్రహాలనే వాడాలని ప్రచారాన్ని నిర్వహిస్తున్న సంస్థ

### ప్లాస్టరప్ ప్యారీస్ తో పర్యావరణానికి కీడు కలుగును

### రామకోటి రామరాజు భక్తి సేవను అభినందిస్తున్న భక్తులు




**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని రామకోటి సంస్థ గత 21 సంవత్సరాలనుండి నిర్విరామంగా మట్టి గణపతుల పంపిణి చేస్తున్నారు. మట్టి గణపతులను వాడి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరి పై ఉందని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భక్తుల సమావేశంలో మాట్లాడుతూ గత 21 సంవత్సరాలనుండి నిర్విరామంగా మట్టి గణపతుల మీద ప్రచారాన్ని నిర్వహించి అందిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని ప్రతిష్టించి పూజించాలన్నారు. ప్లాస్టరప్ ప్యారిస్ట్ తో చేయబడ్డ గణపతులను వాడడం వల్ల చాలా ప్రమాదం ఉందన్నారు. నిమజ్జనం చేసే సమయంలో నీటిలో ఉన్నటువంటి చేపలు, ఇతర జీవరాసులకు, మరియు పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలన్నారు. మొదటి పూజలు అందుకునే వినాయకుడు మన విఘ్నాలన్ని తొలగించి శుభాలు కలగజేస్తాడన్నారు.

## గురుకుల విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

**సామాన్యుడి అస్త్రం ప్రకాశం జిల్లా :** ప్రకాశం జిల్లా,కంభం మండలంలోని గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సృజన ఆత్మహత్యయత్నం చేసుకుంది. గురువారం పాఠశాల బాత్రూంలోకి వెళ్లి లైజాల్ తాగింది. ఇవాళ ఉదయం స్టడీ అవర్స్లో ప్రాజెక్ట్ వర్క్ విషయంలో బయాలజీ టీచర్ అందరి ముందు కొట్టడం వల్ల మనస్థాపం చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బాలికను కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మార్కాపురానికి తరలించినట్లు తెలిపారు.



## పరిశీలన పేరిట పెన్షన్లు తీసివేస్తున్న కూటమి ప్రభుత్వం

సామాన్యుడి అస్త్రం పరవాడ : కూటమి ప్రభుత్వం కొత్తగా పించన్లు మంజూరు చేయకపోగా పరిశీలన పేరిట అర్హుల పింఛన్లను భారీగా కోత విధిస్తోందని ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కూండ్రపు కృష్ణంనాయుడు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వంలో భర్త చనిపోతే భార్యకు తక్షణమే పింఛను మంజూరు చేసేవారని ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. కొన్నేళ్లుగా పింఛన్లు అందుకుంటున్న వారికి కొత్త నిబంధనలతో కొర్రీ పెడుతుందని చెప్పారు. గత సదరం సర్టిఫికెట్లను రద్దు చేసి వికలాంగత్వం తక్కువ ఉందని నెపంతో వేలాది మందిని పింఛన్లకు దూరం చేస్తున్నారని చెప్పారు. అర్హులైన వారికి అనర్హులని నోటీసులు ఇవ్వడంతో వారు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. మంచానికే పరిమితిమై రూ.15వేలు పింఛను అందుకుంటున్న వికలాంగులకు వైకల్యం శాతం తగ్గించి రూ. 6వేలు పింఛనకు పరిమితం చేస్తున్నారని చెప్పారు. అధికారమే పరమి అవధిగా భావించిన కూటమి నాయకులు గత ఎన్నికలలో ఇబ్బడి ముబ్బడిగా హామీలు గుప్పించి గద్దెనెక్కిన తరువాత సంక్షేమ పథకాలలో కోతవిధించడం తగదన్నారు. వైసిపి హయాంలో ప్రతినెలా కొత్త పింఛన్లు మంజూరు చేసేవారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పైబడినా కొత్తగా ఒక పింఛను కూడా మంజూరు చేయలేదన్నారు. తక్షణమే తొలగించిన అర్హుల పింఛన్లు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.



## ముటుకుల సొసైటీ చైర్మన్ యోగేశ్వరరావు ప్రమాణశ్రీకార మహోత్సవంలో పాల్గొన్న టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు



**సామాన్యుడి అస్త్రం ప్రకాశం :** ప్రకాశం జిల్లా, యర్రగొండపాలెం నియోజకవర్గం లోని పుల్లలచెరువు మండలం మానేపల్లి గ్రామంలో నిర్వహించిన ముటుకుల సొసైటీ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణస్వీకార మహోత్సవంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా ఐటీ వరం గ్రామం నుండి మానేపల్లి సొసైటీ కార్యాలయం వరకు ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభలో ఎరిక్షన్ బాబు అధికారుల సమక్షంలో సొసైటీ చైర్మన్ పావులూరి యోగేశ్వరరావు మరియు డైరెక్టర్లు కొటారి అచ్చయ్య , గద్దె వెంకటేశ్వర్లు తో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు కనీస వేతనాలు పెంచాలి

**సామాన్యుడి అస్త్రం పరవాడ :** ఎఫ్ఆర్ఎస్ యాప్ రద్దు చేయాలని నాణ్యమైన 5జి ఫోన్లు ఇవ్వాలని, సంక్షేమ పథకాలను అమలు చేయాలని పరవాడ తాసిల్దార్ ఆఫీస్ వద్ద గురువారం సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. తాసిల్దార్ కి వివిధ సమస్యలతో కూడిన మెమోరాండం ఇవ్వడం జరిగింది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2014 నుండి రాష్ట్ర ప్రభుత్వం 2019 నుండి వేతనాలు పెంచలేదు. ఎఫ్ ఆర్ ఎస్ యాప్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కాలంలో పని భారం పెరిగింది 42 రోజులు చారిత్రక సమ్మె సందర్భంగా 2024 జూలైలో వేతనాల పెంపుదల చేస్తామని మినిట్స్ ఇచ్చారు. అయినా ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం దాని గురించి పట్టించుకోవడం లేదు. అంగన్వాడి సెంటర్ నిర్వహణకు ఇచ్చిన ఫోన్లు పనిచేయడం లేదు పోషణ బాల సంజీవని యాప్స్ అమలుకు ఫోన్లు సపోర్ట్ చేయడం లేదు. మారుమూల ప్రాంతాల్లో నెట్ వర్క్ సమస్య తీవ్రంగా ఉంది. అధికారులు లబ్ధిదారులకు ఫోటో క్యాప్చర్ ఓటిపి ఎఫ్ఆర్ఎస్ ద్వారా సర్కిల్ ఇవ్వాలని పెట్టిన నిబంధన అమలు చేయడానికి అంగన్వాడీలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సరుకులు అన్ని ఒకసారిగా రావటం లేదు. యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి ఎం రమణి మాట్లాడుతూ ఇంటర్నెట్ సిగ్నల్ లేకపోవడం వల్ల



సర్వర్లు పనిచేయకపోవడం వల్ల లబ్ది దారులు ఇబ్బందులు పడుతున్నారు. అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి. యాప్ లు అన్ని కలిసి ఒక యాప్ గా మార్పు చేయాలని ఎఫ్ఆర్ఎస్ ఇన్ అవుట్ రద్దు చేయాలని నిర్వహణ సెంటర్ నిర్వహణకు ట్యాబ్లు 5జి నెట్ ఇవ్వాలని ప్రధానమంత్రి మాతృ వందనం పథకంనీ కొత్తగా అంగన్వాడీలకు అప్పగించరాదు. గ్రాడ్యుటి జీవోలో మార్పులు చేయాలని హెల్పర్ల ప్రమోషన్ లకు గైడెన్స్ రూపొందించాలని. వెంటనే అంగన్వాడీ యూనియన్ చర్చిలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. యూనియన్ ప్రాజెక్ట్ గౌరవ అధ్యక్షురాలు సిహెచ్ దేవి మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో పోరాటాలు చేయకు తప్పదని ప్రభుత్వాన్ని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమ్మాజీ, నీలిమ, భవాని, అరుణ, దేవి, శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు

# రైతులు నానో యూరియా ను వాడండి

**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** మణుగూరు మండలం యూరియా కు బదులుగా తక్కువ ఖర్చుతో నానో యూరియా ను వాడాలని మణుగూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ నానో యూరియా అనేది ఒక ఆధునిక స్మార్ట్ ఎరువు రూపం ఇది తరచుగా సాంప్రదాయ యూరియాకు ప్రత్యామ్నాయంగా ఉపయోగడుతుంది. ఇది ముఖ్యంగా భారతదేశంలో (ఇండియన్ ఫెర్టిలైజర్ కోఆపరేటివ్ లిమిటెడ్) సంస్థ అభివృద్ధి చేసింది.

**నానో యూరియా ఉపయోగాలు (వాడకాలు):**

1. పంటల దిగుబడిని పెంపొందిస్తుంది: పంటలకు అవసరమైన నత్రజని ను సమృద్ధిగా అందిస్తుంది. మొక్కలలో క్లోరోఫిల్ ఉత్పత్తిని పెంచి వృద్ధిని వేగవంతం చేస్తుంది. 2. చెడు ప్రభావాలు లేకుండా తక్కువ మోతాదులో ఫలితం: కేవలం 500 నానో యూరియా సాల్యూషన్ 1 బ్యాగ్ (45 కేజీలు) సాంప్రదాయ యూరియాకు సమానం. 3. భూమి దెబ్బతినకుండా, నేల ఆరోగ్యం మెరుగుపరుస్తుంది: రసాయనిక యూరియా వాడకం తగ్గి, నేలలో సూక్ష్మజీవుల జీవితం నిలబడుతుంది. 4. నీటి వనరుల వినియోగాన్ని తగ్గిస్తుంది: స్ప్రే రూపంలో వాడే కాబట్టి నీటిని తక్కువగా వాడుతుంది. 5. పర్యావరణానికి మేలు చేస్తుంది:



నత్రజని మలినాలుగా భూమిలోకి లేదా నీటిలోకి చేరకుండా అడ్డుకుంటుంది. 6. ఖర్చు తక్కువ, లాభం ఎక్కువ: రైతులకు ఎరువుల కొనుగోలు ఖర్చు తగ్గుతుంది. సులభంగా వాడగల ఫార్మ్ సొల్యూషన్ ఇది స్ప్రేయర్ ద్వారా మొక్కల పైకి నేరుగా పిచికారీ చేయగలదు. ప్రతి ఎకరాకు 500 నానో యూరియా నీటిలో కలిపి, స్ప్రే చేయాలి. పంట పెరుగుదల దశలో పిచికారీ చేయడం ఉత్తమం. వర్షం ఉన్న రోజులలో పిచికారీ చేయకుండా ఉండాలి. వరి, గోధుమ, మొక్కజొన్న, శెనగ, కందులు, పత్తి, పప్పు ధాన్యాలు వంటి అన్ని ప్రధాన పంటల రైతులకు ఇది ఉపయోగపడుతుంది.

# పొగాకు పేరిట రైతులకు టోఖరా

**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** గుంటూరుకు చెందిన ఓ పొగాకు వ్యాపారి చేతిలో మణుగూరు మండలం సాంబాయిగూడెం చిక్కుడు గుంట గ్రామానికి చెందిన రైతులు నిలువునా మోసపోయారు. వివరాలలోకెళ్తే గత 2024వ సంవత్సరం జూన్ నెలలో గుంటూరుకు చెందిన గాడ్ ఫ్రీ ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్ సంస్థకు చెందిన పొగాకు వ్యాపారి కిరణ్ అనే వ్యక్తి సాంబాయిగూడెం, చిక్కుడు గుంట గ్రామాల రైతుల దగ్గరికి వచ్చి రైతుల తమ పొలాల్లో పొగాకు పంట పండించాలని, అందుకు ఎకరానికి 17500 నుండి 25000 చొప్పున అందజేస్తామని హామీ ఇచ్చి రైతుల చేత పొగాకు పంట సుమారు 60 ఎకరాలలో వేయించారని రైతులు ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త అద్వకేట్ కర్నె రవి దృష్టికి తీసుకొని వెళ్లారు. తీరా పంట చేతికి వచ్చిన తర్వాత పొగాకు కిలో 200 బదులుగా 100 నుంచి 120 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని, తద్వారా తాము తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సొంత పొలాల్లోనే కాకుండా కౌలుకు తీసుకొని మరి పొగాకు



పండించామని, ప్రస్తుతం తమ పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని రైతులు వాపోయారు. ఈ విషయమై సామాజిక కార్యకర్త రవి స్పందిస్తూ రైతులెవరు అధైర్యపడవద్దని, వారికి అండగా ఉంటానని, న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తానని హామీ ఇచ్చి, అనంతరం రైతులతో కలిసి మణుగూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అయినా ఉపయోగం లేకుండా పోయింది మాకు న్యాయం జరిగేలా చూడాలని సామాజిక కార్యకర్త లాయర్ కర్నె రవిని రైతులు కోరడం జరిగింది.

# గణేష్ విగ్రహాలకు ఏర్పాటు కి ముందుస్తు అనుమతులు తప్పనిసరి

**సామాన్యుడి అస్త్రం పలనాడు :** ఈ నెల 27 న వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద ఏర్పాటు చేసే వినాయక విగ్రహాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని కారంపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) టీవీ శ్రీనివాసరావు తెలిపారు. కారంపూడి సర్కిల్ సీఐ కార్యాలయంలో అయన విలేకరులతో మాట్లాడుతూ కారంపూడి సర్కిల్ పరిధిలోని కారంపూడి, దుర్గి, రెంటచింతల మండల పరిధిలో ఏర్పాటు చేయనున్న వినాయక విగ్రహాల మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు విద్యుత్, పంచాయితీ,అగ్నిమాపక శాఖల అనుమతి తప్పసరిగా తీసుకోవాలన్నారు. వినాయక మండపాలు,నిమజ్జన ఊరేగింపులో డీజేలకు అనుమతి లేదన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఆయా ప్రభుత్వ శాఖ ల నుంచి అనుమతులు తీసుకోవాలని కోరారు. విగ్రహం ఏర్పాటుకు పరిమిషన్ కు మీసేవ ద్వారా లేదా పోలీస్ స్టేషన్ లో తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వాసు ఇతర పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




## మహిళ దారుణ హత్య.. ఒంటిపై బంగారం చోరీ

**సామాన్యుడి అస్త్రం ప్రకాశం** :పలనాడు జిల్లా, వినుకొండ పట్టణంలో మహిళ వంటిపై బంగారం కోసం దోపిడి దొంగలు దారుణానికి ఒడిగట్టారు. వినుకొండ పట్టణం కళ్యాణపురి కాలనీలో కిరాణా షాప్ నిర్వాహకురాలు ఆలపాటి పుష్ప (38) దారుణ హత్యకు గురయ్యారు. ఒంటిపై బంగారం కోసం దొంగలు కాపు కాసి గురువారం ఉదయం 10:00 గంటల సమయంలో దొంగలు ఇంట్లోకి ప్రవేశించి పుష్ప ని హత్య చేసి ఒంటిపై బంగారాన్ని అపహరించుకు వెళ్లినట్లు స్థానికులు తెలిపారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.



## తల్లితండ్రులకు కొమరోలు ఎస్ఐ నాగరాజు విజ్ఞప్తి




**సామాన్యుడి అస్త్రం ప్రకాశం :** తల్లితండ్రులు తమ పిల్లల్ని వాగుల వద్దకు ఈతకు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని కొమరోలు ఎస్ఐ నాగరాజు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్సై వర్షాకాలంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని వేగంగా ప్రవహిస్తున్న వాగుల వద్దకు వెళ్లొద్దన్నారు. తల్లితండ్రులు తమ పిల్లలపై నిఘా ఉంచాలన్నారు.

## గణేష్ విగ్రహాలకు ఏర్పాటు కి ముందుస్తు అనుమతులు తప్పనిసరి:

సీఐ టీవీ శ్రీనివాసరావు




**సామాన్యుడి అస్త్రం పలనాడు:** ఈ నెల 27 న వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద ఏర్పాటు చేసే వినాయక విగ్రహాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని కారంపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) టీవీ శ్రీనివాసరావు తెలిపారు. కారంపూడి సర్కిల్ సీఐ కార్యాలయంలో అయన విలేకరులతో మాట్లాడుతూ కారంపూడి సర్కిల్ పరిధిలోని కారంపూడి, దుర్గి, రెంటచింతల మండల పరిధిలో ఏర్పాటు చేయనున్న వినాయక విగ్రహాల మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు విద్యుత్, పంచాయితీ,అగ్నిమాపక శాఖల అనుమతి తప్పసరిగా తీసుకోవాలన్నారు. వినాయక మండపాలు,నిమజ్జన ఊరేగింపులో డీజేలకు అనుమతి లేదన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఆయా ప్రభుత్వ శాఖ ల నుంచి అనుమతులు తీసుకోవాలని కోరారు. విగ్రహం ఏర్పాటుకు పరిమిషన్ కు మీసేవ ద్వారా లేదా పోలీస్ స్టేషన్ లో తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వాసు ఇతర పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గుండాల పోలీస్ స్టేషన్ను తనిఖీ చేసిన డీఎస్పీ చంద్రభాను



**సామాన్యుడి అస్త్రం గుండాల:** ఇల్లందు డీఎస్పీ చంద్రభాను వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం రోజున గుండాల పోలీస్ స్టేషన్ను పరిశీలించారు. స్టేషన్ సిబ్బంది కిట్బ్యాగులు, రికార్డులు, నేరాలకు సంబంధించిన ఫైళ్లను తనిఖీ చేశారు. ప్రతి నేరాన్ని సమగ్రంగా దర్యాప్తు చేయాలని సూచించారు. సిబ్బంది సమస్యలను తెలుసుకున్నారు. వర్షాకాలం దృష్ట్యా స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచిస్తూ, వాగులు పొంగిపోవచ్చని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ సమస్యలు రాకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుండాల సీఐ యల్. రవీందర్, ఎస్.ఐ సైదా రవూఫ్తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పోటీలకు ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందచేత

**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** పినపాక మండలంలో కటిక పేదరికంలో ఉన్నప్పటికీ క్రీడల్లో రాణిస్తూ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలానికి చెందిన ఆదివాసీ యువకుడు దబ్బగట్ల లోకేష్‌కు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజ సూర్యరామ్ అండగా నిలిచారు. పాండిచ్చేరిలో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు హాజరు కావడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న లోకేష్‌కి సూర్యరామ్ ?10,000 ఆర్థిక సాయం అందించినారు. కిన్నెరసాని స్పోర్ట్స్ పాఠశాలలో అథ్లెటిక్స్‌లో శిక్షణ పొందుతున్న లోకేష్ అండర్-14 విభాగంలో తన సత్తా చాటాడు. హనుమకొండ, జార?ండ్‌లలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రెండో స్థానంలో నిలిచాడు. ఈ అద్భుతమైన ప్రదర్శనతో జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. కానీ, పేదరికం కారణంగా జాతీయస్థాయిలో తెలంగాణకు పేరు తీసుకురావాలన్న తన కల ఆగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంత్రి సీతక్క తనయుడు కుంజ సూర్యరామ్ వెంటనే స్పందించి లోకేష్‌కి ఆర్థిక సాయం అందించారు. క్రీడాకారులకు ప్రోత్సాహం అందించడంలో తమ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని సూర్యరామ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. లోకేష్‌ను ఇతర క్రీడాకారులు ఆదర్శంగా తీసుకోవాలని, జాతీయ స్థాయిలో విజయం సాధించి రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. సకాలంలో సాయం అందించిన సూర్యరామ్‌కు లోకేష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సహాయంతో లోకేష్ ఇప్పుడు ధైర్యంగా జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనడానికి సిద్ధమయ్యాడు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోడిశాల రామనాధం, సూర్య టీం సభ్యులు పినపాక పట్టి నగర్ సతీష్, భాను, పొనుగోటి చంద్రరావు, అచ్చా నవీన్, జరుపుల రాము నాయక్, కోడిరెక్కల సాయి కుమార్, కల్తీ ప్రభాకర్, అత్తె లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ లో పార్టీ కి భారీ షాక్

**కౌశిక్ రెడ్డి నాయకత్వంలో ముఖ్య నాయకులు బిఆర్ఎస్ పార్టీ లో చేరిక**

**ఈటెల రాజేందర్ ముఖ్య అనుచరులు శాసనసభ్యులు కౌశిక్ రెడ్డి అద్వర్యం లో పార్టీ లో చేరారు**

**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** హుజురాబాద్ రాజకీయాల్లో మరో మలుపు నమోదైంది. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యం లో ప్రజా సేవ పట్ల ఆయన చూపుతున్న ప్రేమ మరియు పార్టీ నే తెలంగాణకు శ్రీరామ రక్షా కెసిఆర్ మళ్ళీ తెలంగాణకు ముఖ్యమంత్రి కావలి అని పలువురు ముఖ్యనేతలు పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

**బిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు:** అనుమళ్ల శామ్‌సుందర్ రెడ్డి (సింగిల్ విండో చైర్మన్ జూపాక ) కట్కూరి మల్లా రెడ్డి(వార్త మల్ల రెడ్డి ) కట్కూరి కోమల్ రెడ్డి ఉప సర్పంచ్ అనుమళ్ల రాజి రెడ్డి (సీనియర్ నాయకులు ) ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాజపా పార్టీ ప్రజల కోసం ఏం చేయలేకపోయింది. హుజురాబాద్ అభివృద్ధి కేవలం కౌశిక్ రెడ్డి నాయకత్వంలోనే సాధ్యం. ప్రజా సంక్షేమం పట్ల ఆయన చూపుతున్న నాయకత్వం మాకు ఎంతో నమ్మకం కలిగించింది. అందుకే మేమంతా ఏకగ్రీవంగా బిఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నాం రేపు జరిగే అన్ని స్థానిక సంస్థల ఎన్నికలో హుజురాబాద్ లో గెలిపించుకుంటాం పార్టీ కోసం కష్టపడి పని చేస్తాం అని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్ ప్రజల కోసం నా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది. పార్టీ లో చేరిన నాయకులకు శుభాకాంక్షలు తెలుపుతూ అందరం కలిసి స్థానిక సంస్థలో హుజురాబాద్ లో జండా ఎగరవేస్తాం అని తెలిపారు బిఆర్ఎస్ పార్టీ శక్తి మరింతగా పెరిగి, ప్రజా ఆశయాలు నెరవేరే దిశలో ముందుకు సాగుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేషన్ చైర్మన్ బాండ శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ గందె శ్రీనివాస్ మాజీ ఎంపీపీ సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులూ శాంతన్ రెడ్డి పాల్గొన్నారు



# తెలంగాణ రాష్ట్రానికి యూరియా సరఫరా చేయడం పై కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపడం తగదు

**తెలంగాణ రాష్ట్రానికి యూరియా మంజూరు చేపియడంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యులు పూర్తిగా విఫలం అయ్యారు. తెలంగాణ రాష్ట్రానికి 50వేల మెట్రిక్ టన్నుల యూరియా మంజూరుకు కృషి చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన**

**జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు**

**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** ఖరీఫ్ సీజన్ స్టార్ట్ అయి మూడు నెలలు అవుతున్న తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాల్సిన 90 వేల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయాల్సింది పోయి 40 వేల మెట్రిక్ టన్నుల కేటాయించి మిగతా 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా ఇవ్వకుండా తెలంగాణలో ఉన్న రైతు సోదరులను ఇబ్బంది పెట్టడమేనని కేంద్రంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం తగదని జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు గురువారం రోజున ఒక ప్రకటన తెలిపారు ఈ సందర్భంగా జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ స్టార్ట్ కాకముందే తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వ్యవసాయ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి తెలంగాణ రాష్ట్రానికి ఎన్ని మెట్రిక్ టన్నుల ఎరువులు మరియు యూరియా కావాలని కేంద్ర ప్రభుత్వానికి నివేదికించినప్పటికీ కావాలనే తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపడం తగదని తెలంగాణ రాష్ట్రం నుండి భారతీయ జనతా పార్టీకి సంబంధించిన 8 మంది పార్లమెంట్ సభ్యులు ఉంటే దాంట్లో ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, మిగతా ఆరుగురు పార్లమెంట్ సభ్యులు తెలంగాణ రైతాంగం ఇంత ఇబ్బంది పడుతున్న యూరియా కోసం పార్లమెంట్ సమావేశాలలో కానీ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర రసాయన మరియు ఎరువుల శాఖ మంత్రివర్యులు జగత్ ప్రకాష్ నడ్డా మాట్లాడి తెలంగాణ రాష్ట్రానికి ఖరీఫ్ సీజనుకు సరిపడే యూరియా సరఫరా చేర్చడంలో విఫలమయ్యారు గతంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు భారత ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర రసాయన మరియు ఎరువుల శాఖ మంత్రివర్యులు జగత్ ప్రకాష్ నడ్డా ప్రత్యేక సమావేశమై తెలంగాణ రాష్ట్రానికి సరిపడే ఎరువులను సరఫరా చేయాలని విజ్ఞప్తి చేసినప్పటికీ కూడా తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ కాడ నుండి తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం ప్రతి విషయంలోనూ వివక్ష చూపుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సూచనతో ఈనెల 12వ తేదీన రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ తో కలిసి ఢిల్లీలో కేంద్ర రసాయన మరియు ఎరువుల శాఖ సహాయ మంత్రి అనుప్రియ సింగ్ పటేల్ కు విజ్ఞప్తి చేశారు మరియు తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎనిమిది మంది కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యులు నిరంతరం తెలంగాణ రాష్ట్ర రైతు సోదరులు పడుతున్న ఇబ్బందిపై పార్లమెంట్ పార్లమెంట్ సమావేశాలలో యూరియా కొరత పై మాట్లాడుతూ అదేవిధంగా కేంద్ర మంత్రులను కలిసి తమ తెలంగాణ రాష్ట్రానికి యూరియా లేక రైతాంగం ఇబ్బంది పడుతున్నారని కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేసి 50వేల మెట్రిక్ టన్నుల యూరియాను రాష్ట్రానికి సరఫరా చేసేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి 50వేల మెట్రిక్ టన్నుల యూరియాను మంజూరు కృషి చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మరియు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యులకు ఈ సందర్భంగా అంబాల రాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి మళ్లీ ఇలాగే ఎరువుల సరఫరా విషయంలోనే కానీ నిధుల విషయంలోనే కానీ వివక్ష కొనసాగితే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు..



## మట్టి మేలు తలపెట్టి..!

**మంచిర్యాల**


సంప్రదాయంగా వస్తున్న పండుగలను ప్రస్తుతం జరుపుకునే విధానంలో చేస్తున్న పొరపాట్లు పర్యావరణానికి ఎన్నో అనర్థాలు తెచ్చి పెడుతున్నాయి. వినాయక చవితి రోజు చేస్తున్న పొరపాట్లు చీకట్లు మిగుల్చుతున్నాయి. కానీ.. వినాయక చవితి అనగానే ఆకర్షణ, హంగు, ఆడంబరాలకు ప్రాధాన్యం ఇవ్వకుండా కొన్నేళ్లుగా రంగుల వినాయకులకు తీసిపోకుండా వివిధ రూపాలతో భక్తులను ఆకట్టుకునే విధంగా మట్టి గణపయ్యలను చూడముచ్చటగా తీర్చిదిద్దుతున్నారు. పర్యావరణానికి అనుకూలంగా మట్టి గణపతి విగ్రహాలను తయారు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. కనుమరుగవుతున్న కులవృత్తిని కాపాడాలనే సదుద్దేశంతో మట్టి వినాయకుల తయారీతో పాటు ఎంతోమందికి ఉపాధినిస్తున్నారు. నెన్నెల మండలం మైలారం గ్రామానికి చెందిన నాగపూరి రాజేంద్రప్రసాద్ మంచిర్యాలలోని సున్నబట్టివాడలో నివాసం ఉంటున్నారు. ఎంబీఏ, ఎంకాం పూర్తి చేసిన ఆయన కులవృత్తితోపాటు పర్యావరణ పరిరక్షణకు ఆలోచన చేశారు. 2015లో ఏడు మట్టి విగ్రహాలు తయారీ చేసి విక్రయించారు. 2018లో 52 మట్టి ప్రతిమలను రూపొందించి పర్యావరణ హితానికి నడుం బిగించారు. ప్రస్తుతం శ్రీగణేష్ క్లే వర్క్ పేరిట సంస్థను ఏర్పాటు చేశారు. దాదాపు 80 మందికి ప్రత్యక్ష, పరోక్షంగా ఉపాధి కల్పిస్తున్నారు. మున్ముందు దీపావళికి ఉపయోగించే ప్రతిమలు, ఇంట్లో వినియోగించే మట్టిపాత్రలు, కుండలు ఇలా అన్ని రకాలు తయారీ చేయాలని నిర్ణయించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి వినాయకుల తయారీ సరఫరా టెండర్ దక్కించుకున్నారు. 40వేల వినాయకులు సరఫరా చేయనున్నారు.

## మానవీయత చాటిన ట్రాఫిక్ ఎస్ఐ హరి శేఖర్



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని:** ట్రాఫిక్ పోలీసులంటే ట్రాఫిక్ నియంత్రణ, జరిమానాలనుకుంటున్నారు కానీ గోదావరిఖని ట్రాఫిక్ ఎస్ఐ మానవీయతను చాటుకుని ప్రాణాపాయస్థితి లో ఉన్న వ్యక్తిని గుర్తించి గుర్తించి వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. గోదావరిఖని నగరపాలక సంస్థ కార్యాలయం సమీపంలో ట్రాఫిక్ ఎస్ ఐ హరి శేఖర్ విధులు నిర్వర్తిస్తున్నారు. పెద్దపల్లి నుంచి మంచిర్యాల వైపుగా ప్రయాణిస్తున్న ఆటో నుంచి ఓ వ్యక్తి జారిపడి తీవ్ర గాయాలయ్యాయి వెంటనే స్పందించిన ట్రాఫిక్ ఎస్ఐ అతన్ని హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం గాయపడిన వ్యక్తి వైద్య చికిత్స అందుకుంటున్నారు. వెంటనే స్పందించి ఆసుపత్రికి తరలించిన ఎస్ ఐ ను ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాసు, సిఐ రాజేశ్వరరావు లు ప్రత్యేకంగా అభినందించారు.

## అంగరంగ వైభవంగా ముటుకుల సొసైటీ చైర్మన్ యోగేశ్వరరావు ప్రమాణస్వీకార మహోత్సవంలో పాల్గొన్న టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారు



**(సామాన్యుడి అస్త్రం:తెలుగుదినపత్రిక డిస్టిక్ స్టాఫ్ రిపోర్టర్)** ప్రకాశం జిల్లా, యర్రగొండపాలెం నియోజకవర్గం లోని పుల్లలచెరువు మండలం మానేపల్లి గ్రామంలో నిర్వహించిన ముటుకుల సొసైటీ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణస్వీకార మహోత్సవంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా ఐటీ వరం గ్రామం నుండి మానేపల్లి సొసైటీ కార్యాలయం వరకు ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభలో ఎరిక్షన్ బాబు గారు అధికారుల సమక్షంలో సొసైటీ చైర్మన్ పావులూరి యోగేశ్వరరావు మరియు డైరెక్టర్లు కొటారి అచ్చయ్య , గద్దె వెంకటేశ్వర్లు తో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు

## వాగుల వద్దకు తమ పిల్లల్ని పంపించవద్దు:

**ఎస్సై నాగరాజు**



**(సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక డిస్టిక్ స్టాఫ్ రిపోర్టర్ )** తల్లితండ్రులు తమ పిల్లల్ని వాగుల వద్దకు ఈతకు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని కొమరోలు ఎస్ఐ నాగరాజు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్సై వర్షాకాలంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని వేగంగా ప్రవహిస్తున్న వాగుల వద్దకు వెళ్లొద్దన్నారు. తల్లితండ్రులు తమ పిల్లలపై నిఘా ఉంచాలన్నారు...

## రామయ్య నాయుడు పార్థివ దేహానికి నివాళులు అర్పించిన వైకాపా నాయకులు



**సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక అనకాపల్లి జిల్లా పరవాడ**

పరవాడ మండలం రావాడ పంచాయతీ ధర్మరాయుడు పేట గ్రామంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు సోదరులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె.ఎస్.ఏ రామయ్య నాయుడు గుండె పోటుతో మృతి చెందడంతో గురువారం వారి స్వగృహం నందు రామయ్య నాయుడు పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి పిల్లలకు మనోధైర్యాన్ని చెప్పిన మాజీ మంత్రి వర్యులు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్, పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్, వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి పైల శ్రీనివాసరావు, పరవాడ జడ్పీటీసీ పైల సన్యాసిరాజు కలిసి వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియచేసి, భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని రామయ్య నాయుడు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పరవాడ మండల వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, పెందుర్తి నియోజకవర్గ బూత్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, కలపాక సర్పంచ్ బోండా కనకరావు, గొర్లివాన్నిపాలెం సర్పంచ్ గొర్లి గోపి అమ్మలు, భరణికం సర్పంచ్ పెదిశెట్టి పూజ శేఖర్, వై.సి.పి నాయకులు కావలి వాసు, జమ్ముల అశోక్, పల్లా గోవింద్, నందవరపు శ్రీనివాసరావు, పైల అప్పలనాయుడు, కావాలి రాజు, వై.సి.పి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సామాన్యుడి అస్త్రం
తెలుగు దినపత్రిక

# బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన రవీందర్ యాదవ్

**-చురుకైన విద్యార్థి నాయకుడు గెల్లు**

**-గెల్లు శ్రీనివాస్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన రవీందర్ యాదవ్**



**సామాన్యుడి అస్త్రం, శేరిలింగంపల్లి :** చురుకైన విద్యార్థి నాయకుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అని శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు రవీందర్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ను ఆయన నివాసంలో కలిశారు. గెల్లు శ్రీనివాస్ పుట్టిన రోజు కావడంతో ప్రత్యేకంగా ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపినట్లు వివరించారు. గెల్లు శ్రీనివాస్ యాదవ్ తెలంగాణ మలివిడత ఉద్యమంలో విద్యార్థి నాయకునిగా ముందుండి చేసిన పోరాటాన్ని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షల కోసం ఎన్ని నిర్బంధాలు ఎదురైనా ఊరుకోలేదన్నారు. నాడు ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించినా, జైలు పాలు చేసినా తెలంగాణ ఉద్యమంలో చురుకుగా సాగాడాని గుర్తు చేశారు. ప్రస్తుతం బీఆర్ఎస్వీ రాష్ట్ర అద్యక్షునిగా విద్యార్థి సమస్యలతో పాటు ప్రజా సమస్యలు, పార్టీ కోసం విశేష కృషి చేస్తున్నారని అన్నారు. మున్ముందు ఇదే స్ఫూర్తితో పార్టీ బలోపేతం కోసం తీసుకునే కార్యక్రమాల్లో తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో గెల్లు శ్రీనివాస్ యాదవ్ రాజకీయంగా మంచి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయనకు పూల బొకె అందజేసి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి నేతలు తుంగ బాలు, ఆంజనేయులు, తదితరులు ఉన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని బలమైన పోరాటాలు చేసేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉన్నారు అని రవీందర్ యాదవ్ వెల్లడించారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్ నాయకులు కార్తీక్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత.. గుండెకోత

**మంచిర్యాల**



కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మంచిర్యాల జిల్లాలో బీతావాహ పరిస్థితులు కనిపించాయి. ఎగువనున్న మహారాష్ట్ర ప్రాంతాల నుంచి వస్తున్న వరదతో పాటు జిల్లాలో కురుస్తున్న వర్షాలతో వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహించాయి. ప్రాణహిత, గోదావరి నదులు ఉగ్రరూపం దాల్చాయి. రోడ్లు, కల్వర్టులు కొట్టుకపోయి పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. లోతట్టు ప్రాంతాల్లోని ఇండ్లల్లోకి నీరు చేరడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఇదంతా ఒక ఎత్తైతే.. భారీ వర్షాలు, వరదలకు పంట పొలాలు నీట మునిగాయి. పెద్ద మొత్తంలో వరి, పత్తి, కూరగాయాల పంటలు దెబ్బతిన్నాయి. ఏపుగా ఎదిగిన మొక్కలు నీట మునిగి వాడిపోయాయి. వరద తాకిడి వరి పైరు కొట్టుకపోయింది. ఒక్క మంచిర్యాల జిల్లాలోనే 7,952 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు వ్యవసాయ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. భారీ వర్షాల కారణంగా మంచిర్యాల జిల్లాలోని 11 మండలాల్లో పంట నష్టం వాటిల్లింది. జిల్లా వ్యాప్తంగా 3230 ఎకరాల్లో వరి, 4698 ఎకరాల్లో పత్తి, 22 ఎకరాల్లో కూరగాయలు, రెండు ఎకరాల పసుపు పంట నష్టం వాటిల్లినట్లు అధికారులు చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితి మరింత తీవ్రంగా ఉండే అవకాశాలున్న నేపథ్యంలో పంట నష్టం మరింత పెరగొచ్చని భావిస్తున్నారు. అత్యధికంగా కన్నెపల్లి మండలంలో 918 ఎకరాల్లో వరి, 1211 ఎకరాల్లో పత్తి నీట మునిగింది. పసుపు పంట సైతం నష్టపోవాల్సి వచ్చింది. భీమిని మండలంలో 245 ఎకరాల్లో వరి, 941 ఎకరాల్లో పత్తి, 20 ఎకరాల్లో కూరగాయల పంటలు దెబ్బతిన్నాయి. వేమనపల్లిలో 520 ఎకరాల వరి, 650 ఎకరాల పత్తి పంటలను వరదలు మంచెత్తాయి. బెల్లంపల్లి మండలంలోనూ దాదాపు వెయ్యి ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అధికారులు గుర్తించారు. భారీ వర్షాలు, వరదలతో నీట మునిగి నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. ఆరుగాలం కష్టపడితే గానీ రెక్కాడితే డొక్కాడని బతుకులనీ, పంట నష్టంతో లక్షల రూపాయలు పెట్టుబడి నీళ్ల పాలయిందని వాపోతున్నారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

**సర్కారు సాయం చేయాలే..**

మాది కన్నెపల్లి. ఎడతెరిపి లేని వానతో మా పత్తి చేనులోకి భారీగా వరద చేరింది. పత్తి చెట్లు ఏపుగా పెరిగినయ్. ఈ సారి దిగుబడి మంచిగా వస్తుందని ఆశపడ్డాం. కానీ వరదలు మా చేను మొత్తం ముంచెత్తినయ్. దాదాపు లక్ష నష్టపోయాం. కంటికి రెప్పలా కాపాడుకున్న పత్తి కండ్ల ముందే నాశనమైపోయింది. ప్రభుత్వం ఆదుకోవాలే. అప్పులపాటు కాకుండా మాకు సాయం చేయాలే. %-% గురుండ్ల శ్రీమతి, కన్నెపల్లి

**నాలుగు ఎకరాల పంట మునిగింది..**

నేను నాలుగు ఎకరాల్లో పత్తి సాగు చేసిన. చేను ఏపుగా పెరిగిందని సంతోష పడ్డా. కానీ వర్షాలతో నెన్నెల ఎర్రవాగు పొంగి నా చేనును మొత్తం నీళ్లలో ముంచింది. లక్షన్నర దాకా నష్టం జరిగింది. పెట్టుబడికి అప్పులు తెచ్చినం. పంటకు పరిహారం ఇప్పించి ప్రభుత్వం ఆదుకోవాలే. రైతులకు అండగా నిలవాలే. %-% ఠాకూర్ అరుణ్‌కుమార్, నెన్నెల

# గాడి తప్పుతున్న విద్యాశాఖ

**ఆదిలాబాద్**




విద్యాశాఖ గాడి తప్పుతోంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం, అధికారుల ప ట్టింపులేమి వెరసీ ఆ శాఖపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఏడేళ్లుగా రెగ్యులర్ డీఈవో లేకపోవడంతో ఉద్యోగులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. ప్రభుత్వం ఇటీవల ఐఏ ఎస్ అధికారికి ఇన్‌చార్జి డీఈవో బాధ్యతలు అప్పగించింది. ఉట్నూర్ ఐటీడీఏ పీవోగా విధులు నిర్వహిస్తున్న ఖుష్బూగుప్తాకు ఇప్పటికే స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేకాధికారి అదనపు బాధ్యతలు సైతం ఉన్నాయి. నాలుగు కీలక బాధ్యతలు ఉండడంతో విద్యాశాఖపై ఫోకస్ పెట్ట డం లేదని తెలుస్తోంది. ఈనెల 5న బాధ్యతలు స్వీకరించగా, ఇప్పటివరకు కనీసం కార్యాలయాన్ని సైతం సందర్శించకపోవడం గమనార్హం.

**ఏడేళ్లుగా ఇన్‌చార్జీలే..**

2018 నుంచి జిల్లాకు ఇన్‌చార్జి డీఈవోలతోనే నెట్టుకొస్తున్నారు. దీంతో విద్యా ప్రమాణాలు పూర్తిగా పడిపోతున్నాయి. సర్కారు బడుల్లో చదువుతున్న పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేద నే విమర్శలున్నాయి. ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోవడం, కొందరు గురువులు వి ద్యార్థినులపై అసభ్యకరంగా ప్రవర్తించడం, తోటి ఉపాధ్యాయులతో గొడవలు పడటం, ఇష్టానుసారంగా విధులకు హాజరుకావడం, పాఠశాల నిధులు కాజేయడం, కార్యాలయ ఉద్యోగులు పలువురు అక్రమాలకు పాల్పడటం వంటివి చోటు చేసుకుంటున్నాయి. పర్యవేక్షణ కొరవడడంతోనే ఈ పరిస్థితి నెలకొందని తెలుస్తోంది. 2018లో రెగ్యులర్ డీఈవోగా జనార్దన్ ఉండగా, ఆయనను సరెండ్ చేశారు. ఆ తర్వాత డైట్ కళాశాల ప్రిన్సిపాల్ రవిందర్ రెడ్డి, నిర్మల్ ఏడీగా పనిచేసిన ప్రణీత ఇన్‌చార్జి డీఈవోలుగా వ్యవహరించారు. వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ఏప్రిల్ నుంచి జూలై వరకు ఇన్‌చార్జి డీఈవోగా పనిచేశారు. ఈనెల 1న ఆయనను విధులను తప్పించి ఐటీడీఏ పీవోకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. ఉట్నూర్‌లోనే బా ధ్యతలు స్వీకరించిన సదరు అధికారి ఇప్పటివరకు జిల్లా కేంద్రంలోని డీఈవో కార్యాలయాన్ని సందర్శించకపోవడం గమనార్హం.

**ఉట్నూర్‌కే ఫైల్స్..**

జిల్లా విద్యాశాఖకు సంబంధించిన ఫైల్స్‌ను ఆ శాఖ అధికారులు, ఉద్యోగులు ఉట్నూర్‌కు తీసుకెళ్తున్నా రు. ఐటీడీఏ పీవోగా ఉన్న ఇన్‌చార్జి డీఈవో అక్కడే ఉండడంతో వారి వద్దకే ఫైళ్లను తీసుకెళ్తున్నట్లు ఉద్యోగులు చెబుతున్నారు. అలాగే విద్యాశాఖ నుంచి విడుదలయ్యే ప్రకటనలు, ఇతర ఉత్తర్వులు, ఫైళ్లపై సంతకాల కోసం తరచూ వెళ్లాల్సి వస్తుందని పేర్కొంటున్నారు.

## చెత్తపై చిత్తశుద్ధి లేని అధికారులు

**-శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి**



**సామాన్యుడి అస్త్రం, హఫీజ్ పేట్ :** నగరంలో అధికారులకు చెత్తపై చిత్తశుద్ధి లేకుండా పోతుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు మిద్దెల మల్లారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం మాట్లాడారు. సర్కిల్ 21 హఫీజ్ పేట్ డివిజన్ లో శానిటరీ విభాగం పూర్తిగా పడకేసిందన్నారు. ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోయిందన్నారు. గత నెల క్రితం అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున శానిటరీ డ్రైవ్ నిర్వహించినా ఫలితం శూన్యమన్నారు. కేవలం ఆ కార్యక్రమం ఫోటోలకే పరిమితమన్నట్లుగా ప్రస్తుత పరిస్థితి మారిందన్నారు. రోజు రోజుకు చెత్త కుప్పలు కుప్పలుగా పేరుకుపోతున్నా అధికారుల్లో ఎటువంటి చలనం లేదన్నారు. దీంతో దుర్గంధం వెదజల్లి స్థానికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అసలే వర్షాకాలం.. సీజనల్ వ్యాధులు ప్రభలే కాలంలో శానిటరీ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నారన్నారు. చెత్త కుప్పలుగా పేరుకుపోవడంతో ఈగలు, దోమలు వృద్ధి చెందుతున్నాయన్నారు. కమిషనర్ ఇదే రోడ్డు గుండా ప్రయాణిస్తారని అయినప్పటికీ చూసి చూడనట్లుగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం అప్రమత్తమై పేరుకుపోయిన చెత్తను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజలు రోగాల బారీన పడే అవకాశం ఉందని వాపోయారు. అలాగే వర్షాలు విపరీతంగా కురిసిన నేపథ్యంలో వార్డుల్లో దోమల మందు పిచికారీ చేయడంతో పాటు .. బ్లీచింగ్ పౌడర్ చల్లి మురుగు కాలువలను శుభ్రం చేయాలని ఆయన కోరారు.

## జిల్లా వ్యాప్తంగా నేడే పనుల జాతర

**మెదక్**

పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, స్వచ్ఛభారత్ మిషన్, గ్రామీణ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేపట్టబోయే పనులు ఏకకాలంలో అన్ని గ్రామాలలో ప్రారంభించడం అనే వినూత్న కార్యక్రమంలను ప్రభుత్వం అమలు చేస్తుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు గురువారం ప్రకటనలో తెలిపారు.పనుల జాతరలో భాగంగా తేదీ. 22 న శుక్రవారం నాడు కొత్త పనులను ప్రారంభించడానికి ముఖ్యంగా పశువుల పాకలు, గొర్రెల షెడ్లు, కోళ్ల ఫామ్ షెడ్లు, పొలం బాటలు, గ్రామపంచాయతీ, అంగన్వాడీ భవనాలు, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్లు, సెగ్రిగేషన్ షెడ్లు, గ్రామీణ రహదారులు, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల ద్వారా చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు, శాసన మండల సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, పాల్గొంటా రని, ఇట్టి కార్యక్రమాన్ని విజయ వంతం చేయవలసిందిగా సంబంధించిన ఆయన సూచించారు.

## పేదలకు భరోసా కల్పిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి

**వెల్దుర్తి**

వెల్దుర్తి మండల కేంద్రంలో గురువారం నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి చేతులమీదుగా అర్హులైన 16 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆరు లక్షల 79 వేల రూపాయల విలువగల చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకాల వైద్య చికిత్సల నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి ఆర్థిక భరోసా కల్పిస్తూ, తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం ధర్మారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, నరసింహారెడ్డి, జగ్గశంకర్ గౌడ్, తలారి మల్లేష్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## మెదక్ వరకు త్వరలో రెండు లైన్ల రహదారి వైభవం నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి

**వెల్దుర్తి**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంనుండి మెదక్ వరకు రెండు వరుసల రహదారి నిర్మాణానికి మోక్షం కలుగుతుందని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి గురువారం నాడు విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సుపరిచితంగా రెండు సంవత్సరాలను పూర్తి చేసుకున్న సందర్భంలో మెదక్ నుండి వెల్దుర్తి వరకు రెండు వరుసల రహదారి త్వరలో నిర్మాణ పనులు చేపడతామని ఆయన అన్నారు. ప్రయాణికులు, వాహనదారులు, ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారన్న విషయం కాంగ్రెస్ ప్రభుత్వ అధిష్టానానికి తాను తెలియజేశానని, దానికి ప్రభుత్వం వెంటనే స్పందించి త్వరలో మెదక్ వరకు రెండు వరుసల రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించి పనుల నిర్మాణాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి వెల్దుర్తి వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు నరసింహారెడ్డి పిషరెన్ మెన్ కార్యదర్శి తలారి మల్లేశం తలారి అన్వేష్ సొసైటీ మాజీడైరెక్టర్ పోతిరెడ్డి వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## 24 న జిన్నారం నూతన కోర్టు ప్రారంభం

**పటాన్ చెరు**

జిన్నారం మండల ప్రజల చిరకాల కోరిక అయిన కోర్టు ప్రారంభం ఈనెల 24వ తేదీ ఆదివారం నాడు ప్రారంభానికి ముహూర్తం ఖరారు అయినట్లు అధికారులు తెలిపారు,ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో జరుగుతున్న ఏర్పాట్లను మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్,న్యాయవాదులు, స్థానిక నాయకుల తో కలిసి పర్యవేక్షించారు. మండల ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న న్యాయస్థానం ఏర్పాటు కల నెరవేరుతోందని రవీందర్ గౌడ్ తెలిపారు. కోర్టు అందుబాటులోకి వస్తే స్థానిక ప్రజలకు న్యాయం పొందడంలో ఎదురవుతున్న ఇబ్బందులు తగ్గుతాయని, చిన్నచిన్న కేసుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా మండల కేంద్రంలోనే న్యాయం లభిస్తుందని ఆయన అన్నారు. కోర్టు ఏర్పాటుతో జిన్నారం మండలానికి మరో గుర్తింపు లభించబోతోందని, న్యాయవాదులకు కూడా విస్తృత స్థాయిలో అవకాశాలు కలుగుతాయని పలువురు న్యాయవాదులు పేర్కొన్నారు. కోర్టు ఆవరణలో జరుగుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేసి,ఈ నెల 24వ తేదీన జరిగే ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# రంగంలోకి విద్యుత్ శాఖ

**హైదరాబాద్ :** పండగపూట హైదరాబాద్ మహా నగరంలోని జీహెచ్ఎంసీ పరిధిలో వరుస విషాదాలు చోటు చేసుకుంటున్నాయి. కేవలం 2 రోజుల్లోనే కరెంట్ షాక్‌తో ఏకంగా 8 మంది మృత్యువాత పడ్డారు. మరొకరు ఆస్పత్రిలో ప్రాణాలతో పోరాడుతున్నారు. కృష్ణాష్టమి రోజున అంటే ఆదివారం రాత్రి రామంతాపూర్‌లోని గోఖుల్‌నగర్‌లో శ్రీకృష్ణుని రథోత్సవం కార్యక్రమంలో విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే ఐదుగురు మృతి చెందారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒకరు చికిత్స పొందుతూ మృతి చెందడంతో రామంతాపూర్ ఘటనలో మృతుల సంఖ్య ఆరుకు చేరింది. ఇక మంగళవారం చాంద్రాయణగుట్ట బండ్లగూడలో కరెంట్ షాక్‌తో ధోని (21), వికాస్ (20) మరణించారు. 22 అడుగుల వినాయకుడి విగ్రహాన్ని చంద్రాయణగుట్ట నుంచి పురానాపుల్‌కు తీసుకొని వెళ్తుండగా కరెంట్ వైర్లు తగిలాయి. వాటిని కర్రతో పక్కకు లేపుతున్న క్రమంలో విద్యుత్ షాక్ తగిలి ఇద్దరు మరణించారు. మరో ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. ఇక అంబర్‌పేటలో వినాయకుడి మండపానికి పందిరి వేస్తుండగా కరెంట్ తీగలను కట్టెతో పైకి లేపుతుండగా షాక్ తగిలి రామ్ చరణ్ అనే వ్యక్తి కందపడి పోయాడు. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఇలా వరుసగా రెండు రోజుల్లో మూడు విద్యుత్ షాక్ ఘటనల్లో 8 మంది మృత్యువాత పడటంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ క్రమంలో విద్యుత్ శాఖ అధికారుల్లో చలనం వచ్చినట్లు కనిపిస్తుంది. రామాంతాపూర్, పాతబస్తీ బండ్లగూడలో జరిగిన విద్యుత్ ప్రమాదాలపై విద్యుత్ శాఖ అధికారులు దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించారు. భారీ వర్షాల నేపథ్యంలో ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ స్తంభాల వద్దకు వెళ్ల వద్దని విద్యుత్ శాఖ అధికారులు ప్రజలకు సూచించారు. వర్షాలు పడే సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా జీహెచ్ఎంసీ పరిధిలోని వివిధ డివిజన్‌లలో కరెంటు స్తంభాలకు ప్రమాదకరంగా వేలాడుతున్న కేబుళ్లను అధికారులు తొలగించే పనిలో పడ్డారు. ఇలా ఉప్పల్, రామాంతాపూర్, చిలకానగర్‌లలో విద్యుత్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.



**నిలిచిపోయిన నెట్ సేవలు**

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విద్యుత్ స్తంభాలపై ఉండే కేబుళ్లను కట్ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. విద్యుత్ షాక్ వల్ల ఇటీవల పలువురు మరణించారు. బండ్లగూడలో ఇద్దరు, రామంతాపూర్‌లో ఇద్దరు కరెంట్ షాక్‌తో చనిపోయిన నేపథ్యంలో ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. ఈ అంశాలపై రివ్యూ నిర్వహించిన భట్టి.. తక్షణమే కేబుళ్లను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు కేబుళ్లను కట్ చేస్తున్నారు. అధికారుల చర్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. చాలా మంది నెట్ రాక తీవ్ర అవస్థలు పడుతున్నారు. వర్క్ ఫ్రమ్ హోమ్ చేసే ఉద్యోగులు ఫైర్ అవుతున్నారు. మరోవైపు ప్రభుత్వ తీరుపై నెట్ ప్రొవైడర్ల తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. కేబుల్ కోతల కారణంగా నగరంలోని పెద్ద సంఖ్యలో బ్రాడ్‌బ్యాండ్ కస్టమర్లు ఇంటర్నెట్ కట్‌లతో ఇబ్బందులు పడుతున్నారని సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సమస్యపై ఊాంఎ డైరెక్టర్ జనరల్ ఎస్పీ కొచ్చర్ మాట్లాడుతూ.. విద్యుత్ శాఖ కేబుల్స్‌ను విచక్షణారహితంగా కత్తిరించడం వల్ల ప్రజలకు ఇంటర్‌నెట్ అంతరాయం ఏర్పడిందన్నారు. "ఇంటర్నెట్ కేబుళ్లలో కరెంట్ ఉండదు. కరెంట్ షాకులకు కేబుల్ వైర్లకు ఎటువంటి సంబంధం లేదు" అని స్పష్టం చేశారు. విద్యుత్ శాఖ చర్యల వల్ల నిత్యావసర సేవ అయిన ఇంటర్నెట్ కనెక్టివిటీకి తీవ్ర అంతరాయాలు కలుగుతున్నాయని ఆయన అన్నారు. ఈ అంతరాయం వల్ల వర్క్ ఫ్రమ్ హోమ్ చేసుకునే ఉద్యోగులు, ఆన్‌లైన్ విద్యార్థులు, డిజిటల్ సేవలను ఉపయోగించుకునే సంస్థలు తీవ్రంగా నష్టపోతున్నాయి. ముఖ్యంగా ఆన్‌లైన్ తరగతులు, వీడియో కాన్ఫరెన్స్‌లు, సాధారణ డిజిటల్ లావాదేవీలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది. సమస్యను పరిష్కరించడానికి, సేవలను వీలైనంత త్వరగా పునరుద్ధరించడానికి ఇంటర్నెట్ సేవల సంస్థలు చురుగ్గా పనిచేస్తున్నాయని ఊాంఎ తెలిపింది. తెగిపోయిన కేబుల్‌లను గుర్తించి వాటిని మరమ్మత్తు చేయడానికి సిబ్బంది అహర్నిశలు శ్రమిస్తున్నారు. అయితే విద్యుత్ శాఖ తరచుగా కేబుళ్లను కత్తిరించడం వల్ల మరమ్మత్తులు పూర్తయిన వెంటనే మళ్ళీ అంతరాయాలు ఏర్పడుతున్నాయని ఐఎస్‌పీల ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నాపై కక్ష గట్టారు.. ఎమ్మెల్సీ కవిత సంచలన లేఖ

**హైదరాబాద్:** సింగరేణి కార్మికులకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బహిరంగ లేఖ రాశారు. బీఆర్ఎస్ ఆఫీస్‌లో టీబీజీకేఎస్ ఎన్నిక కార్మిక చట్టాలకు విరుద్ధం. రాజకీయ కారణాలతోనే టీబీజీకేఎస్ ఎన్నిక. కొందరు నాపై కుట్రలు చేస్తున్నారు" అంటూ కవిత మండిపడ్డారు. "గతంలో కేసీఆర్‌కు రాసిన లేఖలు లీక్ చేసి కుట్రలు చేశారు. పార్టీ వ్యవహారాలను ప్రశ్నిస్తే నాపై కక్షగట్టారు. కుట్రదారులే నన్ను వివిధ రూపాల్లో వేధిస్తున్నారు" అంటూ కవిత చెప్పుకొచ్చారు. "తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) గౌరవాధ్యక్షురాలిగా పదేళ్ల పాటు మీకు సేవ చేసుకునే అవకాశం నాకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నాను. ..ఈ పదేళ్ల కాలంలో టీబీజీకేఎస్ గౌరవాధ్యక్షురాలిగా ప్రతి కార్మిక కుటుంబంలో ఒక సోదరిగా మీకు సేవలందించాను. టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన కొప్పుల ఈశ్వర్‌కు శుభాకాంక్షలు. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పార్టీ ఆఫీస్‌లో ఈ ఎన్నిక నిర్వహించడం సాంకేతికంగా తప్పా, ఒప్పా అనే అంశాలను పక్కన పెడితే రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగినట్టుగా తెలుస్తోంది" అంటూ లేఖలో కవిత పేర్కొన్నారు. కాగా, కవితకు బీఆర్ఎస్ హైకమాండ్ షాకిచ్చిన విషయం తెలిసిందే. టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడి పదవిని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు అప్పగించిన సంగతి తెలిసిందే. ఇన్నాళ్లు ఆ యూనియన్ గౌరవ అధ్యక్షురాలిగా ఉన్న కవితను కాదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. దీనిపై ఎమ్మెల్సీ కవిత స్పందిస్తూ.. గురువారం ఉదయం సింగరేణి కార్మికులకు బహిరంగ లేఖ రాశారు.



# కాంగ్రెస్ కూటమి తీరు దుర్మార్గం

-మొదటిపేజీ తరువాయి



రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం నైతిక విలువలను కాపాడేందుకు రాజ్యాంగ సవరణ తీసుకువస్తోంది. ఇందు కోసం లోక్‌సభలో బిల్లు పెట్టాం. దీన్ని ఏకపక్షంగా తీసుకురావాలని అనుకోవడంలేదు. ఈ బిల్లుపై చర్చ జరపాలని జేపీసీకి పంపాం. లోక్‌సభలో పెట్టిన బిల్లు వల్ల దోచు కున్న వారికి కొంత బాధ కలుగుతోంది. కాంగ్రెస్ పార్టీకి ఎందుకు బాధ కలుగుతుందో అర్థం కావడం లేదు. భవిష్యత్తులో జరిగే 3 రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోరంగా ఓటమి చెందుతుంది. లోక్‌సభలో నిన్న కాంగ్రెస్ కూటమి తీరు దుర్మార్గం. తీవ్రమైన నేరాలపై అరెస్ట్ అయితే ప్రధాని, సీఎం, మంత్రులు పదవీచ్యుతులయ్యే విధంగా బిల్లు తెచ్చాం. రాజకీయాలతో సంబంధం లేని బిల్లు ఇది. కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లుకు ఎందుకు భయపడుతోంది. గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకొన్నట్లు కాంగ్రెస్ పరిస్థితి ఉంది. కోర్టు తీర్పు తర్వాతే అమిత్ షా ఎన్నికల్లో పోటీ చేశారు. నైతిక విలువలు కట్టుబడి నాడు అమిత్ షా రాజీనామా చేశారు. ఆరోపణలు వచ్చినప్పుడు స్వచ్ఛందంగా పదవి నుంచి తొలగి పోవాలి. జేపీసీ ముందు అగ్ని పరీక్ష జరగాలి. ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరవింద్ కేజ్రీవాల్ ఆరు నెలలుగా పైగా జైలులో ఉన్నప్పుడు అక్కడే అధికారులతో రివ్యూ మీటింగ్‌లు పెట్టారని విమర్శించారు. జైలు నుంచే పాలన చేసి.. ప్రభుత్వ యంత్రాంగాన్ని భ్రష్టు పట్టించారన్నారు. తమిళనాడులో మంత్రి సెంథిల్ బాలాజీ జైలు కెళ్లినా రాజీనామా చేయలేదని తెలిపారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ మద్దతుపై మాట్లాడుతూ.. ఉపరాష్ట్రపతి ఎన్నికలో మాకు బీఆర్ఎస్ మద్దతు అవసరం లేదు. వాళ్ళ మద్దతు ఎవరు అడిగారు. మేం అడగలేదు. 50వేల మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు పంపుతున్నాం. తమిళనాడు పోర్టు నుంచి రవాణా జరుగుతుంది. ఇఫ్కో నుంచి 15 వేల మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు వస్తుంది. తెలంగాణలో యూరియా లేదు అని మంత్రుల ప్రకటన వల్లే చాలా మంది స్టాక్ పెట్టుకున్నారు. ఈ సమస్యకు మంత్రుల ప్రకటనలే కారణం. దిగుమతుల సమస్యల వల్ల యూరియా కొంత ఆలస్యం జరిగింది' అని చెప్పుకొచ్చారు.

# యూరియాను కనీసం చూడని నేతలూ విమర్శిన్నారు

**హైదరాబాద్:** మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, యూరియా సరఫరాపై సమీక్షించారు. గోదావరి వరదలపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికారులను ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడారు. భద్రాచలం వద్ద గోదావరి మూడో ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరుకుంటుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. "రాష్ట్రానికి ఆగస్టు వాటా యూరియా ఇవ్వాలి. అత్యవసరాన్ని గుర్తించి త్వరగా ఇవ్వాలి. యూరియాను కనీసం చూడని నేతలు కూడా విమర్శలు చేస్తున్నారు. పెద్దపెద్ద మాటలు మాట్లాడి అభాసుపాలు కావద్దు. నన్ను విమర్శించే వారు కేంద్రమంత్రి నడ్డాను అడగవచ్చు. యూరియా సరఫరాపై అన్ని లెక్కలు



ఇస్తున్నాను. రామచందర్‌రావు అంటే నాకు గౌరవం. అబద్ధాలు చెప్పి భాజపాను బాగు చేయాలంటే సాధ్యం కాదు. రైతులపై రాజకీయాలు చేసి పార్టీని పెంచుకోలేరు. వాస్తవాలను రామచందర్‌రావు ఒప్పుకోవాలి. యూరియాపై ఎప్పటికప్పుడు లెక్కలు కేంద్రానికి పంపుతున్నాం. నిన్నగాక మొన్న వచ్చిన రామచందర్‌రావు విమర్శలు సరికావు. శవాలపై పేలాలు ఏరుకునేలా భాజపా వ్యవహారం ఉంది. యూరియాపై భాజపా అసత్య ప్రచారం మానుకోవాలి. రామచందర్‌రావుకు పలుకుబడి ఉంటే యూరియా తెప్పించాలి. ఆయనకు అంత పలుకుబడి ఉందని నేను అనుకోను. దేశవ్యాప్తంగా యూరియా సమస్య ఉంది. యూరియాను దాచుకొని మేం ఏం చేసుకుంటాం? పదేపదే విమర్శలు సరికాదు. బాధ్యత గల పదవిలో ఉన్నప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలి. యూరియాపై కేంద్ర మంత్రుతు బండి సంజయ్, కిషన్‌రెడ్డితో వ్యక్తిగతంగా మాట్లాడా. కేంద్రాన్ని ఒప్పించి రామచందర్‌రావు.. యూరియా తెప్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం తరఫున చేయాల్సిందంతా చేస్తున్నాం. కేంద్రం కూడా సహకరించాలి." అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

## ఒకేచోటకు సబ్ రిజిస్ట్రార్లు

-మొదటిపేజీ తరువాయి

జిల్లాలో భూముల రేట్లు ఆకాశాన్ని తాకుతున్నాయి. అలాగే ఇక్కడ రియల్? ఎస్టేట్ రంగం జోరుగా సాగుతోంది. అందుకే నిత్యం ఈ ప్రాంతంలోని సబ్? రిజిస్ట్రార్ కార్యాలయాలు అన్నీ కలకలలాడుతాయి. ఇక్కడి రిజిస్ట్రార్? కార్యాలయాల పనితీరు కూడా భేష్‌గానే ఉంటుంది.

**మరోనాలుగు చోట్ల స్థలాలు గుర్తించాల్సి ఉంది**

కూకట్‌పల్లి, వల్లభ్?నగర్?(సెక్టార్?), బాలానగర్?
రెడ్?హిల్స్?, బోయిన్?పల్లి, చిక్కడపల్లి, సికింద్రాబాద్?, మారేడుపల్లి
పటాన్?చెరు, సంగారెడ్డి
ఎల్?బీ నగర్?, సరూర్?నగర్?, చంపాపేట

వసతి సౌకర్యం ఇలా : అత్యాధునిక వసతులతో విశాలమైన భవనం. మూడు ఫ్లోర్లు, ఒక్కో ఫ్లోర్? 16 వేల చదరపు అడుగులు ఉంటుంది. ఈ భవనంలో ఉన్న సౌకర్యాలు

**నిరీక్షణ గది**

వివాహ రిజిస్ట్రేషన్? కోసం వచ్చే వారికి ప్రత్యేక హాల్?
టోకెన్? విధానం వృద్ధులు, దివ్యాంగుల కోసం ర్యాంప్? ఫీడింగ్? రూం
చిన్న పిల్లల కోసం క్రష్ వాష్?రూమ్?లు
వీల్?ఛైర్? సదుపాయం ద్విచక్ర వాహనాలు పార్కింగ్? 300 కార్ల పార్కింగ్? గ్రీన్? బిల్డింగ్? సౌర విద్యుత్తు వినియోగం కేఫ్?

**సముదాయ కేంద్రాలు, సబ్? రిజిస్ట్రార్? కార్యాలయాలు :**

మలక్?పేట – అజాంపుర, చార్మినార్?, దూద్?బౌలి
బంజారాహిల్స్, రోడ్? నెం.10 – బంజారాహిల్స్?, గోల్కొండ, ఎస్సార్?నగర్?
కోహెడ – పెద్ద అంబర్?పేట, హయత్?నగర్?, అబ్దుల్లాపూర్?మెట్?, వనస్థలిపురం
మంఖాల్? – శంషాబాద్?, మహేశ్వరం, ఇబ్రహీంపట్నం
కండ్లకోయ – కుత్బుల్లాపూర్?, కీసర, శామీర్?పేట, మేడ్చల్?
బోడుప్పల్?(మల్లాపూర్?) – ఉప్పల్?, నారపల్లి, కాప్రా, ఘట్?కేసర్?, మల్కాజిగిరి

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్లు.. విచారణ వాయిదా

-మొదటిపేజీ తరువాయి

ఆర్యామ సుందరం వాదనలు వినిపించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదని, నోటీసులు సరైన విధానంలో ఇవ్వలేదని తెలిపారు. నివేదికను కేసీఆర్, హరీశ్‌రావుకు అందించలేదని, కమిషన్ నివేదికపై ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చిందన్న సుందరం పేర్కొన్నారు. రాజకీయంగా నష్టం చేకూర్చేలా నివేదిక రూపొందించారని, సీఎం విలేకరుల సమావేశంలో కమిషన్ నివేదిక వివరాలు వెల్లడించారని.. వెబ్‌సైట్‌లోనూ అప్‌లోడ్ చేశారని.. కేసీఆర్‌కు మాత్రం నివేదిక కాపీలు ఇవ్వలేదని, నివేదిక కాపీలు ఇవ్వాలని ప్రభుత్వానికి లేఖ రాసినా స్పందన లేదన్నారు. కమిషన్ నివేదికపై ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసిందని.. కమిషన్ నివేదిక ఆధారంగా కమిటీ 60 పేజీల నివేదికను రూపొందించినట్లుగా న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. అయితే, అసెంబ్లీలో చర్చించేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని అడ్వకేట్ జనరల్ పేర్కొన్నారు. ఇద్దరు పిటిషనర్లు అసెంబ్లీలో సభ్యులుగా ఉన్నారని ఏజీ పేర్కొనగా.. అలాంటప్పుడు నివేదికను ఎందుకు బయటపెట్టారని హైకోర్టు ప్రశ్నించింది. మీడియా సమావేశంలో ప్రతి విలేకరికి 60 పేజీల నివేదికను ఇచ్చారని కేసీఆర్ తరఫు న్యాయవాది సుందరం సీజే ధర్మాసనానికి తెలిపారు. కోర్టుకు సమర్పించిన నివేదిక కాపీలు సరిగా కనబడడం లేదని సీజే తెలిపారు. స్పష్టంగా కనపడేలా ఉన్న కాపీలు సమర్పిస్తే తర్వాత విచారిస్తామన్నారు. అయితే, ప్రాధాన్యం దృష్ట్యా విచారణ ఇవాళే కొనసాగించాలని కేసీఆర్ తరఫు న్యాయవాది సుందరం హైకోర్టు సీజేకి విజ్ఞప్తి చేశారు. అయితే, ప్రజాధనాన్ని దృష్టిలో ఉంచుకొని జస్టిస్ ఘోష్ కమిషన్‌ను ప్రభుత్వం వేసిందని ఏజీ పేర్కొన్నారు. నివేదికను కేబినెట్ సులభంగా అర్థం చేసుకునేలా 60 పేజీలు రూపొందించారని, 60 పేజీల నివేదిక ఆధారంగా ఘోష్ కమిషన్ నివేదికను కేబినెట్ ఆమోదించిందన్నారు. అసెంబ్లీలో చర్చించి తదుపరి చర్యలు తీసుకునేలా కేబినెట్ నిర్ణయం తీసుకుందని, అసెంబ్లీలో చర్చించే వరకు పిటిషన్‌ను విచారణ చేపట్టొద్దన్న ఏజీ.. కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం కావాలని కోరారు. అయితే, సెక్షన్ 8బీ కింద నోటీసులివ్వలేదని పిటిషనర్లు తప్పుపట్టడం చెల్లదన్న ఏజీ.. కమిషన్ నివేదిక అధికారికంగా విడుదల చేశారా? అని హైకోర్టు ప్రశ్నించింది. సెక్షన్ 8బీ కింద కాకుండా ఏ సెక్షన్ కింద నోటీసులు ఇచ్చారని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదిక ప్రస్తుతం ఏ దశలో ఉందని ఏజీని ప్రశ్నించిన ధర్మాసనం ప్రశ్నించింది. అయితే, కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటారా?.. అసెంబ్లీలో ప్రవేశపెట్టి చర్చ తర్వాత చర్యలు తీసుకుంటారా? అని హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వ నిర్ణయం చెప్పేందుకు సమయం కావాలని హైకోర్టును ఏజీ కోరారు. దాంతో కోర్టు విచారణను రేపటికి వాయిదా వేసింది.

## తెలంగాణ ఇచ్చిన పార్టీ థర్డ్ గ్రేడ్ పార్టీనా?

-మొదటిపేజీ తరువాయి

అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎటువంటి పార్టీనో మీ తండ్రి కేసీఆర్‌ను అడిగితే చెబుతారన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ దగ్గర గ్రూఫ్ ఫోటో దిగింది మర్చిపోయారా? అని మంత్రి కోమటిరెడ్డి నిలదీశారు. 'మా పార్టీ పెట్టిన ఉపరాష్ట్రపతి అభ్యర్థిని దేశం మొత్తం హర్షిస్తుంది. సుదర్శన్ రెడ్డి సుప్రీంకోర్టు జడ్జిగా ఉంటూనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం గళం ఎత్తిన న్యాయ కోవిదుడు. తెలంగాణ బిడ్డ ఉప రాష్ట్రపతి అవ్వడం మీకు ఇష్టం లేదు..మీ తెలంగాణ వాదం పై సందేహాలు తలెత్తుతున్నాయి. తెలంగాణ బిడ్డను వ్యతిరేకించిన మిమ్మల్ని తెలంగాణ ప్రజలు క్షమించరు. లక్షల కోట్ల అవినీతి చేసి ఆ డబ్బు ఉందని కళ్ళు నెత్తికెక్కి కాంగ్రెస్ పై మాట్లాడుతున్నావ్. అహంకారపూరితమైన మాటలు ఇక మాట్లాడకు. దేశం కోసం త్యాగం చేసిన గాంధీ కుటుంబం పై చులకనగా మాట్లాడడం..అమెరికాలో చదివిన మీ విజ్ఞతకు వదిలేస్తున్న. నాడు ప్రపంచలోనే ద బెస్ట్ పిఎం అనిపించుకున్నారు రాజీవ్ గాంధీ. రాజకీయంతో సంబంధం లేకుండా దేశ ఐక్యత కోసం భారత్ జోడో యాత్ర చేశారు రాహుల్ గాంధీ. యూరియా ఎందుకు రావట్లేదో అంత మాత్రం తెలియదా?, కేంద్రం ఇవ్వాల్సింది ఇవ్వకుండా చేస్తుంటే అది మాట్లాడక పోగా.. అజ్ఞానంతో మాట్లాడుతున్నావ్' అని ప్రశ్నించారు.

## ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపికలో రేవంత్ మార్క్..!

-మొదటిపేజీ తరువాయి

ఉపరాష్ట్రపతి బరిలో నిలపడంలో వ్యూహాత్మకంగా వ్యవహరించినట్లు విశ్లేషకులు అంటున్నారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఎంపికతో సీఎం రేవంత్ రాహుల్ గాంధీతో గ్యాప్ ఉందని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పి కొట్టడంతో పాటు ఏపీ సీఎం చంద్రబాబును ఇరకాటంలో పెట్టినట్లు తెలుస్తోంది. గతంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి చెందిన పీవీ నరసింహా రావుకు ప్రధాని అవకాశం రావడంతో రాజకీయంగా టీడీపీకి కాంగ్రెస్ బద్ధ శత్రువు అయినప్పటికీ ఎన్టీఆర్ పీవీకి సంపూర్ణ మద్దతు ప్రకటించి తన గొప్పతనాన్ని - చాటుకున్నారు. ఈ నేపథ్యంలోనే తెలుగు రాష్ట్రాలకు చెందినటువంటి జస్టిస్ సుదర్శన్ రెడ్డి గెలుపుకు తెలుగు రాష్ట్రాలకు చెందిన సీఎం చంద్రబాబు, జనసేన ఛీఫ్ పవన్ కల్యాణ్‌తో పాటు కిషన్ రెడ్డి బండి సంజయ్ సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. దీంతో ఎన్డీఏ కూటమిలో భాగస్వామిగా ఉన్న టీడీపీని జనసేన చీఫ్ పవన్ కల్యాణ్‌ను ఇరుకున పెట్టినట్లు అయిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డి ఎంపిక చేయడంలో కీరోల్ పోషించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఒక నిర్ణయంతో అటు ఏపీ సీఎం, డిప్యూటీ సీఎంలను ఇరుకన పెట్టడంతో పాటు రాజకీయ విమర్శలకు చెక్ పెట్టారని విశ్లేషకులు అంటున్నారు. మరి ఇండియా కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్నటువంటి చంద్రబాబు, పవన్ ఏ విధంగా స్పందిస్తారు..? ఇండియా కూటమి అభ్యర్థి సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇస్తారా లేదా అన్నది ఆసక్తిగా మారింది.

# ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి..




నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న సినిమా గుర్రం పాపిరెడ్డి. ఈ చిత్రాన్ని డా. సంధ్య గోలీ సమర్పణలో ప్రొడ్యూసర్స్ వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మిస్తున్నారు. డార్క్ కామెడీ కథ తో ఇప్పటి వరకు మనం తెరపై చూడని కాన్సెప్ట్‌తో దర్శకుడు మురళీ మనోహర్ రూపొందిస్తున్నారు. త్వరలో 'గుర్రం పాపిరెడ్డి' సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది. ఈ సినిమా నుంచి 'ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి..' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. ఈ పాటకు సురేష్ గంగుల క్యాచీ లిరిక్స్ అందించగా, లక్ష్మి మేఘన, ఎంసీ చేతన్ ఎనర్జిటిక్ గా పాడారు. కృష్ణ సౌరభ్ ఆకట్టుకునే ట్యూన్ తో కంపోజ్ చేశారు. 'ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి, ఏరు దాటివేయ్, ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి, ఓ రూటు వేయ్ గుర్రం పాపిరెడ్డి, ఏక్ మార్ 1234 తుక్కడ, నింగినుంచి ఊడిపడ్డ వాడు ఎవ్వడు ఇక్కడ, మంకీ నుంచి వచ్చిన వాళ్లే కదా అందరు ఇక్కడ, నీరసించి నీరుగారి ఉండిపోకు ఎక్కడ..' అంటూ మంచి బీట్‌తో పాటు ర్యాప్ స్టైల్లో సాగుతుంది ఈ పాట.

# రామ్ కొత్త సినిమా.. రిలీజ్ డేట్ ఎప్పుడంటే?

స్కంద, డబుల్ ఇస్మార్ట్ సినిమాలతో డిజాస్టర్స్ ఎదుర్కొన్న హీరో రామ్.. మాస్ పక్కనబెట్టేశాడు. క్లాస్ సినిమా చేశాడు. అదే 'ఆంధ్ర కింగ్ తాలుకా'. ట్రెండింగ్ బ్యూటీ భాగ్యశ్రీ హీరోయిన్. ఇదివరకే ఓ మెలోడీ పాట రాగా దానికి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలోనే ఇప్పుడు రిలీజ్ తేదీని ప్రకటించారు. ఈ ఏడాది ఇప్పటికే చాలావరకు సినిమాలన్నీ రిలీజ్ డేట్స్ ఫిక్స్ చేసేసుకున్నాయి. వచ్చే రెండు నెలల్లో రవితేజ 'మాస్ జాతర', తేజ సజ్జా 'మిరాయ్', అనుష్క 'ఘాటీ', పవన్ కల్యాణ్ 'ఓజీ', రిషభ్ శెట్టి 'కాంతార' తదితర చిత్రాలు రాబోతున్నాయి. డిసెంబరులో 'రాజాసాబ్' లైనులో ఉంది. దీంతో కొత్త సినిమాలొచ్చినా సరే అన్ సీజన్‌లోనే రావాల్సి ఉంటుంది. ఇప్పుడు రామ్ చిత్రం కూడా నవంబర్ 28న షెడ్యూల్ చేశారు. ఈ మేరకు అధికారికంగా ప్రకటించారు. అయితే 'ఆంధ్ర కింగ్ తాలుకా' సినిమాకు చిన్న ప్రాబ్లమ్ ఉంది. ఇదొచ్చిన వారానికి 'రాజాసాబ్' రిలీజ్ కానుంది. ఒకవేళ ఇది సంక్రాంతికి వాయిదా పడినా, అదే తేదీకి 'అఖండ 2' రావొచ్చని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఒకవేళ ఈ రెండింటిలో ఏది రిలీజైనా సరే రామ్ చిత్రానికి కలెక్షన్స్ పరంగా ఇబ్బంది ఉండొచ్చు. 'ఆంధ్ర కింగ్ తాలుకా' చిత్రం హీరోలని అభిమానించే ఫ్యాన్ బయోపిక్ అని చెప్పారు. ఇందులో భాగ్య శ్రీ హీరోయిన్. అయితే ఈ సినిమా చేస్తున్నప్పుడే రామ్-భాగ్యశ్రీ ప్రేమలో పడ్డారని, ప్రస్తుతం డేటింగ్ కూడా చేస్తున్నారని రూమర్స్ వినిపిస్తున్నాయి. మరి ఇది ఎంతవరకు నిజమో తెలియాల్సి ఉంది.




# ఓటీటీలో కాజోల్ హార్రర్ థ్రిల్లర్ మా డిజిటల్ డెబ్యూ..

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న టాలెంటెడ్ హీరోయిన్ల జాబితాలో ఫస్ట్ ప్లేస్‌లో ఉంటుంది బాలీవుడ్ భామ కాజోల్ ఈ ఏడాది జూన్‌లో మైథలాజికల్ హార్రర్ థ్రిల్లర్ మా సినిమాతో థియేటర్లలోకి వచ్చింది కాజోల్. అజయ్ దేవ్‌గన్ నిర్మించిన ఈ చిత్రానికి బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ రివ్యూస్ వచ్చాయి. విశాల్ ఫురియా డైరెక్ట్ చేసిన ఈ చిత్రం సైతాన్ యూనివర్స్‌లో వచ్చిన మా ప్రాజెక్ట్ బాక్సాఫీస్ వద్ద రూ.51.64 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. థియాట్రికల్ రన్ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఇక ఓటీటీలో తన లక్‌ను పరీక్షించుకునేందుకు ఆగస్టు 22న (నేడు) డిజిటల్ ఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతున్నట్టు ఓటీటీ ప్లాట్‌ఫాం అధికారికంగా ప్రకటించింది. అయితే నెట్‌ఫ్లిక్స్‌లో మా డబ్బింగ్ వెర్షన్లు ఎప్పటినుంచి అందుబాటులోకి వస్తాయనేది తెలియాల్సి ఉంది. మరి నెట్‌ఫ్లిక్స్‌లో హార్రర్ థ్రిల్లర్‌కు ప్రేక్షకులు ఎలా స్పందిస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఈ మూవీలో రోనిత్ రాయ్, ఇంద్రనీల్ సేన్ గుప్తా, ఖెరిన్ శర్మ, జితన్ గులాటి, జితేంద్ర కుమార్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని దేవ్‌గన్ ఫిలిమ్స్, జియో స్టూడియోస్, పనోరమ స్టూడియోస్ బ్యానర్లపై అజయ్ దేవ్‌గన్, జ్యోతి దేశ్ పాండే, కుమార్ మంగత్ పాఠక్ సంయుక్తంగా తెరకెక్కించారు.

# 'కన్యా కుమారి' మంచి సినిమా అవుతుంది



ప్రముఖ నటి మధు శాలిని సమర్పకురాలిగా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. రాడికల్ పిక్చర్స్ బ్యానర్ పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొందించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రం ఆగస్టు 27న వి నాయక చవితి సందర్భంగా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్, ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ "టీజర్ చాలా బాగుంది. శ్రీచరణ్, గీత్ చక్కగా నటించారు. క్యారెక్టర్స్‌లో ఒదిగిపోయారు. కచ్చితంగా ఇది చాలా మంచి సినిమా అవుతుందని నమ్మకం కలిగింది"అని అన్నారు. మూవీ సమర్పకురాలు మధు శాలిని మాట్లాడుతూ "సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. శ్రీ చరణ్, గీత్ వాళ్ళిద్దరు కూడా అక్కడే పుట్టి పెరిగినట్టు నటించారు. బన్నీ వాసు సపోర్ట్‌తో ఈ సినిమాని రిలీజ్ చేస్తున్నాము. సృజన్ అద్భుతమైన సినిమాని మన ముందుకు తీసుకొచ్చారు. తప్పకుండా ఈ సినిమాని థియేటర్స్ లో చూసి ఆస్వాదించాలని కోరుకుంటున్నాను"అని తెలిపారు. డైరెక్టర్ సృజన్ మాట్లాడుతూ "సినిమాలో పాత్రలన్నీ కూడా రియల్ లైఫ్ నుంచి వచ్చినవే. ఈ సినిమాలో చాలా మంచి డ్రామా ఉంది"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శశి కుమార్ తిక్క, హీరోయిన్ గీత్ సైని, శ్రీ చరణ్ పాల్గొన్నారు.

'కన్యా కుమారి' మంచి సినిమా అవుతుంది



ప్రముఖ నటి మధు శాలిని సమర్పకురాలిగా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. రాడికల్ పిక్చర్స్ బ్యానర్ పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొందించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ చిత్రం ఆగస్టు 27న వి నాయక చవితి సందర్భంగా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్, ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో స్టార్ బాయ్ సిద్దు జొన్నలగడ్డ మాట్లాడుతూ "టీజర్ చాలా బాగుంది. శ్రీచరణ్, గీత్ చక్కగా నటించారు. క్యారెక్టర్స్‌లో ఒదిగిపోయారు. కచ్చితంగా ఇది చాలా మంచి సినిమా అవుతుందని నమ్మకం కలిగింది"అని అన్నారు. మూవీ సమర్పకురాలు మధు శాలిని మాట్లాడుతూ "సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. శ్రీ చరణ్, గీత్ వాళ్ళిద్దరు కూడా అక్కడే పుట్టి పెరిగినట్టు నటించారు. బన్నీ వాసు సపోర్ట్‌తో ఈ సినిమాని రిలీజ్ చేస్తున్నాము. సృజన్ అద్భుతమైన సినిమాని మన ముందుకు తీసుకొచ్చారు. తప్పకుండా ఈ సినిమాని థియేటర్స్ లో చూసి ఆస్వాదించాలని కోరుకుంటున్నాను"అని తెలిపారు. డైరెక్టర్ సృజన్ మాట్లాడుతూ "సినిమాలో పాత్రలన్నీ కూడా రియల్ లైఫ్ నుంచి వచ్చినవే. ఈ సినిమాలో చాలా మంచి డ్రామా ఉంది"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శశి కుమార్ తిక్క, హీరోయిన్ గీత్ సైని, శ్రీ చరణ్ పాల్గొన్నారు.

# సింహం ఎప్పటికీ సింహమే.

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోటీలో పొత్తు అంశంపై తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్ మరోసారి క్లారిటీ ఇచ్చారు. వచ్చే ఏడాది జరగబోయే ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు ఉండబోదని.. టీవీకే సింగిల్‌గానే బరిలోకి దిగుతుందని స్పష్టం చేశారాయన. గురువారం సాయంత్రం మధురై పరపతిలో జరిగిన మానాడు వేదికగా.. నాలుగు లక్షల మంది అభిమానులు,పార్టీ కార్యకర్తల కోలాహలం నడుమ విజయ్ ప్రసంగించారు. టీవీకే భావజాల శత్రువు బీజేపీ రాజకీయ విరోధి డీఎంకే ఇందులో.. ఏ కూటమికి, పార్టీకి బానిసగా ఉండాల్సిన అవసరం నాకు లేదు. మాది స్వార్థపూరిత కూటమి కాదు. ఆత్మగౌరవ కూటమి. వచ్చే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేకు, తమ పార్టీ కి మధ్యే ప్రధాన పోటీ ఉంటుందన్నారు. బీజేపీతో చేతులు కలిపే ప్రసక్తే లేదు. మనుగడ కోసమే ఇతర పార్టీలు పొత్తు పెట్టుకుంటున్నాయి. ఆరెస్సెస్ ముందు మనం ఎందుకు తలవంచాలి?. తమిళ అస్తిత్వాన్ని ప్రతిపక్షాలు తగ్గిస్తున్నాయి. కులం కాదు.. మతం కాదు.. తమిళుడికే టీవీకే తరఫున ప్రాధాన్యం ఇస్తాం. కచ్చతీవులకు శ్రీలంక నుంచి స్వేచ్ఛ కల్పిస్తాం. తమిళ జాలర్లకు అప్పగిస్తాం. నీట్ రద్దు కోసం పోరాటం చేస్తాం.



రాష్ట్ర సీఎం ఎంకే స్టాలిన్ ఢిల్లీలో రహస్య సమావేశాలు జరుపుతున్నారు. ఆయన పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. టీవీకే తరఫున రాష్ట్రంలో ప్రతి ఇంటి తలుపును తడతామన్నారు. తనను ఎంత విమర్శిస్తే అంత ఎదుగుతానని వ్యాఖ్యానించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విప్లవం సృష్టిస్తామన్నారు. ఈ క్రమంలో.. తాను మధురై ఈస్ట్ నుంచి పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. అడవిలో సింహం అనేది ప్రత్యేకమైంది. అది గర్జిస్తే.. ఎనిమిది కిలోమీటర్ల దాకా వినిపిస్తుంది. అలాంటి సింహమే వేటాడేది. అడవిలో గుంటనక్కలెన్నో ఉంటాయి. కానీ, సింహం ఒక్కటే ఉంటుంది. అదే అడవికి రారాజు. సింహం ఎప్పటికీ సింహమే. ఇదే మన డిక్లరేషన్ అని సింగిల్ పోటీని మరోసారి విజయ్ ధృవీకరించారు. నా ప్రజా జీవితంలోకి వచ్చిన తర్వాత చాలా విమర్శలు వచ్చాయి. కానీ నేనేంటో మీకు బాగా తెలుసు. నేను వాటిని సీరియస్‌గా తీసుకోను. నేను తమిళనాడు ప్రజల మాట మాత్రమే వింటాను. చిన్న నవ్వుతో విమర్శలను పక్కన పెడతాను. మా స్వరం ఆపలేని స్వరం.. మా శక్తి ఆపలేని శక్తి. రాజకీయాల్లోకి రాక ముందు.. నేను రాజకీయాలకు రాలేనన్నారు. పార్టీ స్థాపించినప్పుడు, అది సరిపోదు, ప్రజలు ఓటు వేయరని అన్నారని విజయ్ గుర్తు చేసుకున్నారు. మదురైకి వచ్చినప్పుడు నాకు అలంగానల్లూరు జల్లికట్టు, మదురై మీనాక్షి అమ్మన్ గుర్తుకొస్తారు. ఈ గడ్డకు చెందిన కెప్టెన్ విజయకాంత్‌తో అనేక అనుభవాలు నాకున్నాయి. 1967, 1977 ఎన్నికల ఫలితాలు 2026లో పునరావృతం అవుతాయి. టీవీకే ఆ చరిత్రను తిరిగి రాస్తుంది అని విజయ్ ధీమా వ్యక్తం చేశారు.

# మన రాకెట్‌లో.. మన వ్యోమగామి

**న్యూఢిల్లీ:** ఆస్ట్రోనాట్ శుభాంశు శుక్లా ఇండియాలో టూర్ చేస్తున్న విషయం తెలిసిందే. అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌కు వెళ్లిన వచ్చిన ఆయన.. ఇవాళ ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. రాబోయే రోజుల్లో మనదేశ వ్యోమనౌకలో, మన దేశ రాకెట్ ద్వారా.. మన దేశ వ్యోమగామి.. అంతరిక్షంలోకి వెళ్లనున్నట్లు శుక్లా ఆశాభావం వ్యక్తం చేశారు. అంతరిక్ష కేంద్ర అనుభవం వెలకట్టలేనిదని, అక్కడ ఎంతో నేర్చుకున్నట్లు ఆయన చెప్పారు. అంతరిక్షం నుంచి భారత్ అద్భుతంగా కనిపిస్తున్నదన్నారు. 1984లో ఆస్ట్రోనాట్ రాకేశ్ శర్మ చెప్పినట్లు సారే జహాసే అచ్చా అన్న రీతిలోనే ఇండియా ఇప్పటికీ ఉన్నట్లు శుక్లా తెలిపారు.

ఆక్సియం-4 మిషన్‌కు చెందిన ఫాల్కన్9 రాకెట్‌లో ప్రయాణించినట్లు శుభాంశు శుక్లా చెప్పారు. క్రూ డ్రాగన్ క్యాప్సూల్‌లో వ్యోమగాములు ఉన్నట్లు వెల్లడించారు. అంతరిక్షానికి మనుషులను తీసుకెళ్లే నౌకల్లో ఇదొకటి అని తెలిపారు. ఈ మిషన్‌లో తాను మిషన్ పైలట్‌గా చేసినట్లు చెప్పారు. క్రూ డ్రాగన్ క్యాప్సూల్‌లో మొత్తం నాలుగు సీట్లు ఉంటాయన్నారు. మిషన్‌కు పైలట్ కావడం వల్ల.. కమాండర్‌తో పని చేయాల్సి ఉంటుందని, ఆ తర్వాత క్రూ డ్రాగన్ సిస్టమ్స్‌తో ఇంటరాక్ట్ కావాల్సి ఉంటుందన్నారు. భారతీయ పరిశోధకులు అభివృద్ధి చేసిన ప్రయోగాలను అక్కడ పర్ఫార్మ్ చేయాల్సి వచ్చిందన్నారు. స్టెమ్ డెమోలు, ఫోటోలు తీయడం, వీడియోలు తీయడం కూడా చేసినట్లు తెలిపారు. శిక్షణ పొందిన దాని కన్నా ఎక్కువగా మానవ అంతరిక్ష మిషన్‌ను హ్యాండిల్ చేయాల్సి వస్తుందన్నారు. ఆ



మిషన్‌లో భాగం కావడం వల్ల వచ్చే జ్ఞానం వెలకట్టలేనిదన్నారు. గత కొంత కాలం సేకరిస్తున్న సమాచారం .. మన దేశం చేపట్టే అంతరిక్ష ప్రయోగాలకు ఉపయుక్తంగా ఉంటుందని శుక్లా పేర్కొన్నారు. గగన్‌యాన్‌తో పాటు భారతీయ అంతరిక్ష కేంద్రం ప్రాజెక్టులో తన అభవనం కీలకం కానున్నట్లు చెప్పారు.తొందరలోనే మన క్యాప్సూల్ నుంచి మన రాకెట్ ద్వారా మన దేశ వ్యోమగామి అంతరిక్షం వెళ్తారన్నారు. గ్రౌండ్‌లో పనిచేసిన అనుభం చాలా భిన్నంగా ఉంటుందన్నారు. అంతరిక్ష ప్రయాణ సమయంలో మానవ శరీరం చాలా మార్పులకు లోనవుతుందన్నారు. 20 రోజుల పాటు అంతరిక్షంలో ఉంటే, అప్పుడు శరీరాన్ని ఎలా గురుత్వాకర్షణలో ఉంచాలన్న విషయాన్ని మరిచిపోతుందన్నారు.

# కొంప ముంచింది ఆ ఇద్దరే..
# 30 రోజులు జైల్లో ఉంటే నేతల పదవి ఊస్టింగ్..


**న్యూఢిల్లీ:** తీవ్ర నేరారోపణలు ఎదుర్కొంటూ ఏకధాటిగా 30 రోజులుగా కస్టడీలో గడుపుతున్న ప్రధానమంత్రి, ముఖ్య మంత్రి, కేంద్ర రాష్ట్రమంత్రులను పదవి నుంచి తొలగించేలా కేంద్రం మూడు బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టింది. కేంద్రం ఈ వివాదాస్పద బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టేందుకు ఇద్దరు నేతలు కారణమని తెలుస్తోంది. ఇంతకీ ఎవరా ఇద్దరు? వాళ్లు ఏం నేరం చేశారు. గతేడాది ఢిల్లీ సీఎంగా ఉన్న అరవింద్ కేజ్రీవాల్ మద్యం పాలసీ కేసులో జైలు శిక్షను అనుభవించారు. జైలు నుంచి పరిపాలన కొనసాగించారు. ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. ఎన్నికల్లో ఓటమి సంగతి అటుంచితే.. లిక్కర్ కేసులో అరెస్టయిన కేజ్రీవాల్ రాజీనామా చేయకపోవడంతో,తీవ్రమైన నేరాలకు పాల్పడి నెలకు పైగా జైలు శిక్ష అనుభవిస్తున్న ప్రజాప్రతినిధుల్ని పదవుల్ని తొలగించేలా కేంద్రం చట్టాన్ని అమలు చేయాలని నిర్ణయించిందని ప్రభుత్వ ఉన్నత వర్గాలు తెలిపాయి. మద్యం పాలసీ కేసులో కేజ్రీవాల్ గతేడాది జూన్‌లో అరెస్టయ్యారు.జూన్ నుంచి సెప్టెంబర్ వరకు జైలు శిక్షను అనుభవించారు. జైలు శిక్షను అనుభవించే సమయం లో సీఎం పదవికి రాజీనామా చేయలేదు.ఆ సమయంలో ఈ చట్టాన్ని అమలు చేయాలని కేంద్రం భావించింది. కానీ ఆ



సమయంలో చట్టాన్ని ప్రవేశపెడితే ప్రతిపక్షాలపై కేంద్రం ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతోందని అపవాదు వస్తుందనే ఉద్దేశ్యంతో వేచి చూసి ధోరణిని అవలంభించింది. కొంత కాలం తర్వాత జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓడిపోవడంతో వివాదాస్పద చట్టం మరుగున పడింది. మళ్లీ ఇన్నాళ్లకు అదే చట్టాన్ని అమలు చేసేలా లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టింది కేంద్రం కేంద్రం ఈ చట్టాన్ని అమలు చేసేందుకు ప్రేరేపించిన మరో కేసు తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీ కేసు. డీఎంకే పార్టీలో నాలుగు సార్లు సెంథిల్ బాలాజీ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. తమిళనాడు మాజీ రవాణాశాఖ మంత్రి, ఉద్యోగాల పేరుతో లంచాలు తీసుకున్నారన్న ఆరోపణలపై ఈడీ కేసు నమోదు చేసింది. 2023లో ఆయనను అరెస్ట్ చేసింది. దాదాపు 14 నెలలు జైల్లో ఉన్న తర్వాత 2024 సెప్టెంబర్ 26న బెయిల్ మంజూరైంది. సెంథిల్ బాలాజీ అరెస్టయి జైలు శిక్షను అనుభవిస్తున్న సమయంలో ఎలాంటి శాఖ లేకపోయినా మంత్రిగా కొనసాగారు. ఇదే విషయంలో మద్రాస్ హైకోర్టు బాలాజీపై తీవ్ర విమర్శలు చేసింది. శాఖ లేకుండా మంత్రిగా కొనసాగడం అంటే రాజ్యాంగాన్ని అపహాస్యం చేసినట్లే అవుతుందని వ్యాఖ్యానించింది. ఆ తర్వాత న్యాయపరమైన చిక్కులు ఉత్పన్నం కావడంతో తన పదవికి రాజీనామా చేశారు. బెయిల్ తర్వాత అన్నాడీఎంకేలో చేరి సెంథిల్ బాలాజీ మళ్లీ మంత్రిగా బాధ్యతలు చేపట్టడంపై సుప్రీం కోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. బెయిల్ ఇచ్చిన మరుసటి రోజు మీరు మంత్రిగా ప్రమాణం చేశారు. ఇప్పుడు సీనియర్ కేబినెట్ మంత్రిగా ఉన్నారు. సాక్షులు ప్రభావితం అవుతారనే అభిప్రాయం రావచ్చు'అని కోర్టు వ్యాఖ్యానించింది. ఇలా తప్పులు చేసి 30రోజుల పాటు జైలు శిక్షను అనుభవించిన నేతల పదవులు కోల్పోయేలా బిల్లును ప్రవేశపెట్టేందుకు కేంద్రం కసరత్తు చేసినట్లు సమాచారం.

# లోక్‌సభ నిరవధిక వాయిదా.. ప్రతిపక్ష నేతలపై స్పీకర్ ఫైర్

**ఢిల్లీ:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా లోక్‌సభ నిరవధిక వాయిదా పడింది. సమావేశాల్లో భాగంగా 21 రోజుల పాటు జరిగిన లోక్‌సభ నేడు నిరవధికంగా వాయిదా పడింది. ఈ సందర్భంగా విపక్షాల తీరుపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఎక్కువ శాతం నిరసనలతోనే సభ గడిచింది. బీహార్‌లో చేపట్టిన ఓట్ల సవరణ ప్రక్రియపై చర్చ చేపట్టాలని విపక్షాలు ముందు నుంచి డిమాండ్ చేస్తున్నాయి. కానీ, ఆ అంశంపై ఇచ్చిన వాయిదా తీర్మానాలను ప్రభుత్వం మాత్రం పక్కన పెట్టేసింది. జాబితా నుంచి 65 లక్షల ఓటర్ల తొలగింపుపై చర్చ చేపట్టాలని వర్షాకాల సమావేశాలు ప్రారంభం నుంచి విపక్షాలు డిమాండ్ చేశాయి. నేడు లోక్‌సభకు ప్రధాని మోదీ వచ్చారు. కానీ విపక్షాలు మాత్రం తమ పట్టువీడలేదు. విపక్షాల తీరుతో విసుగెత్తిన స్పీకర్ ఓం బిర్లా .. సభను నిరవధికంగా వాయిదా వేశారు. విపక్షాల వల్లే ఈసారి సభ సరిగా జరగలేదని ఆయన అన్నారు. ఇక రాజ్యసభ ఇవాళ మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడింది. ఈ సమావేశాల్లో కేంద్రం ప్రవేశపెట్టిన 14 బిల్లుల్లో 12 బిల్లులకు లోకసభ ఆమోదం తెలిపింది. ఆపరేషన్ సిందూర్‌పై అత్యధికంగా 37 గంటలపాటు జూలై 28, 29 తేదీల్లో ప్రత్యేక చర్చ నడిచింది. ఆగస్టు 18న భారత అంతరిక్ష కార్యక్రమ విజయాలపై కూడా ప్రత్యేక చర్చ మొదలైనా ప్రతిపక్ష ఎంపీల నిరసనల కారణంగా చర్చ పూర్తికాలేదు. ఈ సమావేశాల్లో చర్చించాల్సిన జాబితాలో 419 ప్రశ్నలు ఉన్నా,



కేవలం 55 ప్రశ్నలపై మాత్రమే చర్చ జరిగింది.

## యూత్ కాంగ్రెస్ లీడర్లు మంచి టాలెంటెడ్ ఉన్నారు.. కానీ



న్యూఢిల్లీ: కొంతకాలంగా ఓట్ చోరీ అంశంపై అటు ఈసీనీ, ఇటు కేంద్రాన్ని విమర్శిస్తున్న ఏఐసీసీ నేత రాహుల్ గాంధీలో అభద్రతా భావంతో కొట్టుమిట్టాడుతున్నారని ప్రధాని నరేంద్ర మోదీ చురకలంటిచినట్లు తెలుస్తోంది. గురువారం పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా టీ బ్రేక్‌లో ఎన్డీఏ నేతలతో మోదీ ఈ మేరకు వ్యాఖ్యానించారు. 'కాంగ్రెస్‌లో యువత టాలెంట్‌కు కొదవలేదు. చాలామంది యువ కాంగ్రెస్ నాయకుల్లో మంచి టాలెంట్ ఉంది. యూత్ కాంగ్రెస్ లీడర్లు మంచి టాలెంటెడ్ ఉన్నారు. కానీ వారికి మాట్లాడే అవకాశం రావడం లేదు. దాన్ని రాహుల్ గాంధీనే కల్పించడం లేదు. రాహుల్ గాంధీ అభద్రతా భావంతో ఉన్నట్లు ఉన్నారు. ఇది " కుటుంబ అభద్రతాభావం" అయి ఉండొచ్చు' అని ఎన్డీఏ నేతలతో మోదీ వ్యాఖ్యానించినట్లు సమాచారం. కాగా, పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా లోక్‌సభ నిరవధిక వాయిదా పడింది. సమావేశాల్లో భాగంగా 21 రోజుల పాటు జరిగిన లోక్‌సభ నేడు నిరవధికంగా వాయిదా పడింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఎక్కువ శాతం నిరసనలతోనే సభ గడిచింది. బీహార్‌లో చేపట్టిన ఓట్ల సవరణ ప్రక్రియపై చర్చ చేపట్టాలని విపక్షాలు ముందు నుంచి డిమాండ్ చేస్తున్నాయి. కానీ, ఆ అంశంపై ఇచ్చిన వాయిదా తీర్మానాలను ప్రభుత్వం మాత్రం పక్కన పెట్టేసింది. జాబితా నుంచి 65 లక్షల ఓటర్ల తొలగింపుపై చర్చ చేపట్టాలని వర్షాకాల సమావేశాలు ప్రారంభం నుంచి విపక్షాలు డిమాండ్ చేశాయి. నేడు లోక్‌సభకు ప్రధాని మోదీ వచ్చారు. కానీ విపక్షాలు మాత్రం తమ పట్టువీడలేదు. విపక్షాల తీరుతో విసుగెత్తిన స్పీకర్ ఓం బిర్లా .. సభను నిరవధికంగా వాయిదా వేశారు.

## భవిష్యత్ ఇంధనం హైడ్రోజన్




భవిష్యత్ ఇంధనం హైడ్రోజన్ అని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు. రాబోయే కాలంలో పెట్రోల్, డీజిల్ వంటి సాంప్రదాయ ఇంధనాలను హైడ్రోజన్ భర్తీ చేస్తుందని తెలిపారు. రాబోయే కాలంలో రవాణా, పరిశ్రమ మొత్తం ఎలక్ట్రిక్ వాహనాలు, బయో ఇంధనం, హైడ్రోజన్‌పై ఆధారపడి ఉంటుందని గడ్కరీ వివరించారు. హైడ్రోజన్ రోడ్డు రవాణాకు మాత్రమే పరిమితం కాకుండా రైల్వే, విమానయాన రంగంలో ఉపయోగించనున్నట్లు చెప్పారు. రైళ్లు హైడ్రోజన్‌తో నడుస్తాయని.. విమానాలు హైడ్రోజన్‌తోనే ఎగురుతాయన్నారు. శిలాజ ఇంధనాలపై ఆధారపడడం ఇక అంతమవుతుందన్నారు. భారతదేశం ఇటీవల జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆటోమేకర్‌గా అవతరించింది. అమెరికా ఆటో పరిశ్రమ విలువ దాదాపు రూ.78 లక్షల కోట్లు, చైనా విలువ రూ.49 లక్షల కోట్లు. భారతదేశం విలువ రూ.22 లక్షల కోట్లు అని గడ్కరీ చెప్పారు. కొద్దిరోజుల కిందట మెర్సిడెస్ గ్లోబల్ చైర్మన్ కంపెనీ భారతదేశంలో ఎలక్ట్రిక్ మెర్సిడెస్ కార్లను తయారు చేస్తుందని తనతో చెప్పారని ఆయన అన్నారు. విద్యుత్, బయో ఇంధనం, హైడ్రోజన్ టెక్నాలజీని పెద్ద ఎత్తున అవలంబిస్తే, భారతదేశం కార్బన్ న్యూట్రాలిటీ వైపు వేగంగా అడుగులు వేయడమే కాకుండా ఉద్యోగాలను సృష్టించడం, పర్యావరణాన్ని కాపాడడం, అభివృద్ధిని వేగవంతం చేస్తుందని గడ్కరీ చెప్పారు. నేడు హైడ్రోజన్ ధర కిలోకు 5-6 డాలర్లు ఉందని గడ్కరీ చెప్పారు. కానీ, దాన్ని కిలోకు డాలర్‌కు తగ్గిస్తే భారతదేశం చమురు ఉత్పత్తి చేసే దేశాల హోదాను కూడా సాధించగలదన్నారు. దాంతో భారతదేశాన్ని ఇంధన దిగుమతి చేసుకునే దేశం నుంచి ఇంధన ఎగుమతి చేసే దేశంగా మార్చవచ్చన్నారు. హైడ్రోజన్‌ను స్వీకరించడంలో అతిపెద్ద సమస్య ఫిల్లింగ్ స్టేషన్లు, సరఫరా వ్యవస్థలను సిద్ధం చేయడమేనన్నారు. ఈ రంగాల్లో వెంటనే, పెద్ద ఎత్తున పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

## భర్తపై ఆధారపడనని భార్య చెప్పొద్దు : సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ:** పెళ్లి అంటే ఒక్కటిగా కలిసి జీవించడం అని, ఒకరిమీద ఒకరు ఆధారపడకుండా.. వ్యక్తిగతంగా జీవించడం కాదు అని సుప్రీంకోర్టు పేర్కొన్నది. వేర్వేరుగా జీవిస్తున్న భార్యాభర్తల కేసులో ఇవాళ సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పెళ్లి చేసుకున్న జంట.. భాగస్వామి మీద ఆధారపడకుండా, వ్యక్తిగతంగా ఉంటానని చెప్పడం సరికాదు అని కోర్టు తెలిపింది. ఒకవేళ ఎవరైనా వ్యక్తిగతంగా జీవించాలనుకుంటే, అప్పుడు వాళ్లు వైవాహిక బంధంలోకి వెళ్లకూడదని సుప్రీం ధర్మాసనం తెలిపింది. జస్టిస్ బీవీ నాగరత్న, ఆర్ మహాదేవన్‌తో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. వివాహ బంధం కొనసాగుతున్న సమయంలోనే.. వ్యక్తిగతంగా జీవిస్తామని.. భార్య కానీ, భర్త కానీ చెప్పడం కుదరదు అని కోర్టు చెప్పింది. ఈ విషయంలో కోర్టు చాలా స్పష్టంగా ఉందని, పెళ్లి అంటే కలిసి జీవించడం అని ధర్మాసనం అభిప్రాయపడింది. పెళ్లి అంటే ఇద్దరు వ్యక్తులు, రెండు ఆత్మలు ఏకం కావడం అని, మీరెలా వ్యక్తిగతంగా ఉండగలరని కోర్టు ప్రశ్నించింది. పెళ్లి చేసుకున్న జంట.. వ్యక్తిగతంగా జీవిస్తానని చెప్పడం అసాధ్యమని కోర్టు పేర్కొన్నది. ఒకవేళ ఆ జంట ఒక్కటైతే, మేం సంతోషంగా ఉంటామని, ఎందుకంటే వాళ్ల పిల్లలు ఇంకా చిన్నవయసులోనే ఉన్నారని కోర్టు చెప్పింది. గూడు చెదిరిన ఇంట్లో ఎలా ఆ పిల్లలు ఉంటారని, దీంట్లో వాళ్ల తప్పు ఏంటని కోర్టు ప్రశ్నించింది. ఇద్దరూ తమ మధ్య ఉన్న విబేధాలను పరిష్కరించుకోవాలని కోర్టు సూచించింది. ప్రతి భార్యాభర్తల మధ్య ఏదో ఒక రకమైన వివాదం ఉంటుందని కోర్టు అభిప్రాయపడింది. హైదరాబాద్‌కు చెందిన ఓ మహిళ దాఖలు చేసిన పిటీషన్‌పై ఇవాళ సుప్రీంలో విచారణ జరిగింది. భర్త సింగపూర్‌లో ఉంటున్నాడు. ఆ జంటకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే సింగపూర్ వెళ్లేందుకు భార్య ఇష్టపడం లేదు. సింగపూర్‌లో తన భర్త ప్రవర్తన సరిగా లేదని ఆమె కోర్టుకు చెప్పింది. ఆ సమయంలో కోర్టు ఆమెను కొన్ని ప్రశ్నలు వేసింది. పిల్లల పేరిట కొంత అమౌంట్ డిపాజిట్ చేయాలని భర్తకు కోర్టు సూచన చేయగా, అయితే తాను ఎవరిపై ఆధారపడడానికి ఇష్టంగా లేనట్లు భార్య చెప్పింది. ఆ సమయంలో జస్టిస్ నాగరత్న స్పందిస్తూ మీరలా మాట్లాడకూడదని, ఒకసారి పెళ్లి అయితే, మీరు భావోద్వేగంగా, మరే రీతిలో అయినా భర్తపై ఆధారపడుతారని, ఆర్థికంగా కాకపోవచ్చు అని అన్నారు. నేను ఎవరి మీద ఆధారపడను అని చెప్పవద్దు అని, అలాంటప్పుడు ఎందుకు పెళ్లి చేసుకున్నారని జస్టిస్ నాగరత్న అడిగారు. నేను పాత కాలం మనిషినే కావొచ్చు, కానీ భర్తపై ఆధారపడను అని ఏ భార్య కూడా చెప్పవద్దు అని అన్నారు. మీరంతా చదువుకున్నవాళ్లు, సమస్యను మీరే పరిష్కరించుకోవాలని జస్టిస్ తెలిపారు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.